


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాల సందర్భంగా వేదికపై స్మారక స్టాంపును విడుదల చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ. చిత్రంలో సీఎం చంద్రబాబు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు

# సాయి ప్రేమ.. విశ్వవ్యాప్తం

*సత్యసాయి మన మధ్య భౌతికంగా లేనప్పటికీ.. ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణాభివృద్ధి, ప్రజలకు వైద్యంలాంటి సేవలతో ప్రతిరూపంగా ఉన్నట్టే. శ్రీసత్యసాయి శతజయంత్యుత్సవాలు జరుపుకోవటం మనకు వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచవ్యాప్తంగా కోట్లమందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుదైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్లమంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు. అందుకే –సాయి ప్రేమ విశ్వవ్యాప్తం.. అనంతం.*

**ప్రధాని నరేంద్ర మోదీ**



- కరుణ, శాంతి, కర్మ అనే అంశాలపైనే అంతా ఆలోచించాలి
- భుజ్ భూకంప సమయంలో సాయి సేవలు నిరుపమానం
- సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ
- బోధించారు... చదివించారు... సేవలందించారు
- మానవ సేవే మాధవ సేవను బోధిస్తూ ఆచరించారు
- శతజయంత్యుత్సవాల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

2

*పుట్టపర్తిలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చారిత్రాత్మక శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు. భగవాన్ తన జీవితాన్ని "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి' అనే నినాదానికి అంకితం చేసి, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం ద్వారా లక్షలాది మందిని ఉద్ధరించారు. సత్యసాయి మార్గాన్ని విశ్వసిస్తూ.. స్మారక నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల చేయడం ద్వారా ఆయన వారసత్వంపట్ల అచెంచల విశ్వాసాన్ని, దేశంయొక్క గౌరవాన్ని ఇనుమడిరప చేశారు. మీ చర్యలు.. ఆయన సందేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మాకు స్ఫూర్తినిస్తోంది.*

**-చంద్రబాబు నాయుడు**



## ప్రేమ ఉన్నంతవరకు సాయి మనమధ్యే..

- ఇప్పటికీ.. బంగారూ అని పిలుస్తున్నట్టే అన్పిస్తుంది
- భగవాన్ సత్యసాయి చూపిన బాటలో మనం నడవాలి
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో ట్రస్ట్ విద్య, వైద్య సేవలు
- శతజయంత్యుత్సవాల్లో మంత్రి నారా లోకేష్

3



## రైతు సంక్షేమానికి పంచసూత్రాలు

- నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అంశాలపై ఫోకస్
- రైతు మీసం మెలేసే రోజులు రాబోతున్నాయి
- మొంథా తుఫాన్ బాధిత రైతులకు త్వరలో రూ.390 కోట్లు ఇస్తాం
- రెండోవిడత అన్నదాత సుఖీభవ నిధుల విడుదలలో చంద్రబాబు
- 46,85,838మంది రైతులకు రూ.3,135 కోట్ల మేర లబ్ధి

4

*ఎన్ని ఇబ్బందులొచ్చినా.. నదీ అనుసంధానంతో ప్రతి ఎకరాకూ నీళ్లిచ్చే బాధ్యత ఎన్డీయేదే. 2024 జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమం కోసం కమలాపురం వచ్చాను. నాడు ఏ ఉత్సాహంతో ఉన్నారో.. ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నారు. కడపలో నిర్వహించిన మహానాడును విజయవంతం చేశారు. మహానాడు ద్వారా కడప గడ్డమీద తెదేపా సత్తా ఏంటో నిరూపించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలిచ్చాం. హామీల అమలు సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఇప్పటివరకు 46.85 లక్షలమంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నాం. రైతులపట్ల మా ప్రభుత్వానికి ఉండే చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం.*

*- సీఎం చంద్రబాబు నాయుడు*

## అభివృద్ధిలో చంద్రబాబు అన్ స్టాపబుల్

- నూతన విధానాలు, ప్రమాణాలే ఆయనకు కొలమానాలు
- ఎక్స్‌లో ట్వీట్ చేసిన దిగ్గజ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర
- అది తన బాధ్యతంటూ సీఎం చంద్రబాబు వినమ్ర సమాధానం

- వివరాలు 6 లో..

## నేడు బిహార్‌కు చంద్రబాబు, లోకేష్

- నితీష్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు

6



## యువతే.. భారత భవిష్యత్!

- ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ దూరదృష్టి
- భాషా, సంస్కృతి ఐక్యతకు ప్రతీక ఈ వర్శిటీ
- పరిస్థితులు కఠినంగా ఉన్నా.. రాష్ట్రాన్ని నిలబెడుతున్న చంద్రబాబు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్
- మూడు రోజుల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు
- సమాజాభివృద్ధికి యువత ముందుకు రావాలి
- ద్రావిడ వర్శిటీ విద్యార్థులతో భేటీలో నారా భువనేశ్వరి

7





## బీసీ హాస్టళ్లలో ఆర్‌వో ప్లాంట్లు

- బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి
- 45 రోజుల్లో ప్రక్రియ పూర్తికి ఆదేశం

12

# సాయి ప్రేమ.. విశ్వవ్యాప్తం





- కరుణ, శాంతి, కర్మ అనే అంశాలపైనే అంతా ఆలోచించాలి
- భుజ్ భూకంప సమయంలో సాయి సేవలు నిరుపమానం
- సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ
- బోధించారు... చదివించారు... సేవలందించారు:
- మానవ సేవే మాధవ సేవను బోధిస్తూ ఆచరించారు
- శతజయంత్యుత్సవాల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన
- రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ

పుట్టపర్తి (చైతన్య రథం): సేవా పరమో ధర్మః అనేది మన మూల జీవన విధానంలోనే ఉందని... లవ్ ఆల్ సర్వ్ ఆల్ అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధించారని... తాను ఆచరించడంతో పాటు సంస్థలూ అదే పాటించేలా శ్రీ సత్యసాయి అందరిలోనూ స్ఫూర్తి నింపారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శ్రీ సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, శ్రీనివాస వర్మ, కిషన్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ సహా పయ్యావుల, సవిత, అనగాని సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.100 స్మారక నాణేన్ని విడుదల చేశారు. సత్యసాయి స్మారక తపాళా బిళ్లల్ని ప్రధాని, సీఎం ఆవిష్కరించారు. మొదట శ్రీ సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో పాల్గొనడానికి పుట్టపర్తికి చేరుకున్న ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఘన స్వాగతం పలికారు. తర్వాత కుశ్వంత్ హాల్లో సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

“సత్యసాయి మన మధ్య భౌతికంగా లేనప్పటికీ ఆయన స్థాపించిన సంస్థలు గ్రామీణాభివృద్ధి, ప్రజలకు వైద్యంలాంటి సేవల్ని అందిస్తున్నాయి. శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు జరుపుకోవటం మనకు వరం. బాబా పాటించిన ప్రేమ, సేవ భావన ప్రపంచవ్యాప్తంగా కోట్లమందిని ప్రభావితం చేస్తోంది. బాబా జీవితమే వసుదైక కుటుంబకం అనే భావనతో ఉండేది. మన భారతీయుల జీవన విధానమే సేవ, భక్తి, జ్ఞానం. కోట్లమంది బాబా భక్తులు దేశవ్యాప్తంగా మానవ సేవే మాధవ సేవ అని భావించి సేవలు అందిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి వైపరీత్యం వచ్చినా శ్రీసత్యసాయి సేవాదళ్ సభ్యులు ప్రజలకు సేవలందిస్తున్నారు. భుజ్ భూకంపం సమయంలో సేవాదళ్ చేసిన సేవలు నాకు బాగా గుర్తు. 3 వేల కిలోమీటర్లకు పైగా తాగునీటి పైపుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి తీర్చారు. వైద్యం ఉచితంగా అందిస్తున్న సంస్థలను బాబా నిర్మించారు. సుకన్య సమృద్ధి యోజన కోసం వేలమంది బాలికలకు ఆర్థిక సాయం అందిస్తోంది ట్రస్టు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 4 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలున్నాయి. రూ.3.25 లక్షల కోట్లకు పైగా నిధులు ఈ ఖాతాల్లో ఉన్నాయి. వారణాసి ఎంపీగా అక్కడ 27 వేలమంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజన కింద నిధులు జమ చేయించాను. సోషల్ సెక్యూరిటీ కవరేజ్ కోసం దేశంలో చాలా పథకాలను ప్రారంభించాం. వీటిపై విదేశాల్లో కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. శ్రీసత్యసాయి ట్రస్టు తరపున వంద గిర్ జాతి గోవులను పేదవారికి నా చేతుల మీదుగా అందించటం సంతోషంగా ఉంది. పేద ప్రజల జీవితాల్లో ఈ గోవుల ద్వారా పెను మార్పు సంభవిస్తుంది. రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా వారణాసిలో 480కి పైగా గిర్ జాతి ఆవులను పేదవారికి అందించాం. ఇప్పుడు వెయ్యికిపైగా గిర్ ఆవులు ఆ ప్రాంతంలో తయారయ్యాయి. రువాండాలో 200కు పైగా గిర్ ఆవులన్నాయి. గోవుల దానంలాంటి సంప్రదాయం అక్కడ కూడా ఉంది. గోసంపద ద్వారా పాల ఉత్పత్తి, పౌష్టికాహారం, సోషల్ ఇమ్యూనిటీ లాంటివి పెరుగుతాయి. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశం ముందుకు వెళ్తోంది. ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరం. వోకల్ ఫర్ లోకల్ అనే మంత్రాన్ని అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను. స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తే ఆత్మనిర్భర్ భారత్ తయారైనట్టే. శ్రీ భగవాన్ సత్యసాయి ప్రేరణతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రతీ వ్యక్తి ఆలోచనలో కరుణ, శాంతి, కర్మ అనే విధానాల ద్వారా ముందుకు వెళ్లాలి” అని ప్రధాని మోదీ సూచించారు.

## సాయి సేవ.. విశ్వ సౌభాగ్యం

**- చంద్రబాబు**



జయంత్యుత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. “భూమిపై మనకు తెలిసిన, మనం చూసిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్యసాయి. ప్రేమ, సేవ, ప్రశాంతత, పరిష్కారానికి ఆయన ప్రతిరూపం. లవ్ ఆల్ సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ అనేది శ్రీసత్యసాయి మనకు చూపిన మార్గం. విశ్వశాంతి, విశ్వసౌభాగ్యం, సకల జనుల సంతోషం అనే భావనతో బాబా జీవించారు. భగవాన్ నడిచిన పుణ్యభూమిలో ఇవాళ ఆయన శతజయంతి వేడుకలు జరుపుకుంటున్నాం. మానవ సేవే మాధవ సేవ అని నమ్మిన సత్యసాయి బాబా దాన్నే బోధించారు, ఆచరించారు, ఫలితం చూపించారు. ప్రేమ ఒక్కటే మతం, హృదయం ఒక్కటే భాష, మానవత్వమే కులం, అన్నిచోట్లా దైవం ఉన్నారని బాబా బోధించారు. నాస్తికుల్ని సైతం ఆధ్యాత్మికతవైపు నడిపించారు. వేర్వేరు దేశాలు వేర్వేరు ప్రాంతాల ప్రజలను మనో దర్శనంతో ప్రభావితం చేశారు. మానవ సేవే మాధవ సేవ అనే ఆయన భావనతో శ్రీసత్యసాయి భక్తులు మానవాళికి సేవలు అందిస్తున్నారు. భక్తుల్ని ఎంతో ప్రేమగా ‘బంగారూ’... అంటూ ఆయన పిలిచే పిలుపు ఎప్పటికీ గుర్తుంటుంది. బాబాతో నాకు ఎన్నో అనుభవాలున్నాయి. ట్రస్ట్ కార్యక్రమాలపై పలుమార్లు నాతో చర్చించారు. విలువలతో కూడిన విద్యను 1నుంచి ఉన్నత విద్య వరకూ ఉచితంగా అందించారు. 102 సత్యసాయి విద్యాలయాలు... 60,000 మందికి ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. సూపర్ స్పెషాలిటీ, జనరల్ ఆస్పత్రులు, మొబైల్ ఆస్పత్రుల ద్వారా రోజూ రోగులకు సేవలందుతున్నాయి. రాయలసీమ ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రశాంతి నిలయాన్ని తాకట్టుపెట్టి అయినా ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఈ విషయం తెలిసి భక్తులు ముందుకు వచ్చి కోట్లాది రూపాయలు విరాళంగా ఇచ్చారు. రూ.550 కోట్లు ఖర్చుపెట్టి ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 1600 గ్రామాలు, 30 లక్షలకు పైగా జనాభాకు నీరిచ్చారు. చెన్నై డ్రింకింగ్ వాటర్ మోడర్నైజేషన్ స్కీంకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి స్ఫూర్తిని, ఆయన చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి. రాష్ట్ర ప్రభుత్వం భగవాన్ శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది” అని సీఎం చంద్రబాబు వెల్లడించారు





చైతన్యరథం



# ప్రేమ ఉన్నంతవరకు సాయి మనమధ్యే ఉంటారు

- ఇప్పటికీ.. బంగారూ అని బాబా పిలుస్తున్నట్టే అన్పిస్తుంది
- భగవాన్ సత్యసాయి బాబా చూపిన బాటలో మనం నడవాలి
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో సత్యసాయి ట్రస్ట్ విద్య, వైద్య సేవలు
- సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో మంత్రి నారా లోకేష్



పుట్టపర్తి (చైతన్య రథం): ప్రశాంతి నిలయం ప్రశాంతతకు ఆలయం. ఇక్కడికి వచ్చినప్పుడల్లా "బంగారూ" అని బాబా నన్ను పిలిచినట్టే అనిపిస్తుంది. మనుషుల్లో ప్రేమ ఉన్నంత వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మన మధ్యలోనే ఉంటారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి శతజయంత్యుత్సవాల సందర్భంగా ప్రశాంతి నిలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ సినీనటి ఐశ్వర్యరాయ్ బచ్చన్, పలువురు రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 'ఇది కేవలం వేడుక కాదు. లోతైన, దైవిక కృతజ్ఞతా క్షణం. ప్రేమ, సేవ, శాశ్వతమైన విలువల ద్వారా మానవాళిని మార్చిన వందేళ్ల పవిత్ర ప్రయాణం' అని వ్యాఖ్యానించారు.

"భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చారిత్రక శతాబ్ది ఉత్సవ నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు. బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా అదృష్టం. మనం నిజం మాట్లాడితే, సత్యసాయిబాబా మనతోనే ఉంటారు. భగవాన్ చెప్పినట్లు.. సేవే కులం... సమానత్వమే మతం... ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు పవిత్రమైనవి. సత్యసాయి చూపించిన మార్గం 'అందరినీ ప్రేమించు –అందరికి సేవ చేయి'... 'ఎప్పటికీ సహాయం చేయి –ఎవరినీ బాధించకు'.. ఆయన చూపిన బాటలో మనమంతా నడవాలి. "నా జీవితం నా సందేశం" అని ఆయన జీవితాన్ని మనకు పాఠంగా నేర్పారని లోకేష్ పేర్కొన్నారు.

"ఒక మారుమూల గ్రామంలో పుట్టిన ఒక దైవిక లక్ష్యం... నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికత, సేవకు ప్రతిరూపంగా విరాజిల్లుతోంది. బాబా జీవితం... ఖండాలు, సంస్కృతులు, విశ్వాసాలు, వయసుతో సంబంధం లేకుండా లక్షలాది మందికి ప్రేరణగా నిలుస్తోంది. బాబా బోధనలు ప్రపంచ ప్రేమ, సమత, స్వార్థరహిత సేవను నిర్వచిస్తూ ప్రతి మనిషికి సందేశం అందిస్తుంది. భగవాన్ చూపిన పవిత్ర మార్గాన్ని అనుసరిస్తూ, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సమాజానికి విశేషమైన సేవలను అందిస్తున్నాయి. బాబా చూపిన కరుణను మార్గదర్శకంగా తీసుకొని ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ద్వారా కీలకమైన శస్త్రచికిత్సలు చేస్తూ లక్షలాదిమందికి పునర్జన్మ నిస్తున్నారు" అని లోకేష్ ఉద్ఘాటించారు.

"సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి. విద్యార్థుల్లో సమాజంపట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా సేవలందిస్తున్నాయి. సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను, పట్టణాలు, గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయి. నేటి యువత సాంకేతికత– కరుణ, ఆవిష్కరణ –సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలి. మీరు నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలి. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్‌లకు నేడు నైతిక మేధస్సు అవసరం. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా యువతకు ఇచ్చిన సందేశం ఇదే"నని లోకేష్ గుర్తు చేశారు.

"పేదలకు ప్రేమతో సహాయం అందించాలి అని బాబా చెప్పిన మాటలు నాకు స్ఫూర్తి. భగవాన్ చెప్పినట్లుగా –పిల్లలకు చిన్నప్పటి నుండే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో దేవుడుని చూశారు భగవాన్. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. ఇది భగవాన్‌కి మనం శతజయంతి సందర్భంగా ఇచ్చే ఘన నివాళి. కేంద్ర ప్రభుత్వం భగవాన్ సత్యసాయి పేరిట ప్రత్యేకంగా రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి.. ఏపీ ప్రజలు, సత్యసాయి భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా" అని లోకేష్ స్పష్టం చేశారు.

### మహా సమాధిని దర్శించుకున్న లోకేష్

బుధవారం ఉదయం ప్రశాంతి నిలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్.. తొలుత సాయికుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం పుట్టపర్తి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలకు హాజరయ్యారు.

## సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి

- ఎక్స్‌లో పోస్టు చేసిన ఆనంద్ మహీంద్రా
- సహృదయానికి ధన్యవాదాలు: చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశంసిస్తూ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "సీఎం చంద్రబాబు తిరుగులేని శక్తి" అని కొనియాడారు. అభివృద్ధిపట్ల ఆయనకు అచంచలమైన అంకితభావం ఉందన్నారు. "నూతన విధానాలుండాలని చంద్రబాబు తపిస్తుంటారు. ప్రతి ఒక్కరి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తారు" అని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆనంద్ మహీంద్రా ట్వీట్‌కు సీఎం చంద్రబాబు గౌరవభావంతో కూడిన రిప్లై ఇచ్చారు. ఆమేరకు ఎక్స్‌లో రిప్లై ఇస్తూ.. "ఆనంద్ జీ, మీ సహృదయానికి ధన్యవాదాలు. భారతదేశం పరివర్తనాత్మక వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని దృఢంగా విశ్వసిస్తున్నా. విధాన నిర్ణేతలుగా మన బాధ్యత నిరంతరం నూతన ఆవిష్కరణలు చేయడం, ప్రజల విస్తారమైన వ్యవస్థాపక శక్తిని అన్‌లాక్ చేయడానికి కొత్త మార్గాలను సృష్టించడం. నేను ఈ జాతీయ ప్రయత్నంలో నా వంతు పాత్ర పోషిస్తున్నాను. గత కొన్ని దశాబ్దాలుగా మీ మద్దతు, భాగస్వామ్యం అమూల్యమైనవి. త్వరలో మిమ్మల్ని ఆంధ్రప్రదేశ్‌కు స్వాగతించడానికి ఎదురు చూస్తున్నాను" అని పేర్కొన్నారు.

## మీ బోధనా తీరు, అంకితభావం అత్యద్భుతం: మంత్రి లోకేష్




అమరావతి (చైతన్య రథం): బాపట్ల పట్టణం వృక్షనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వర్తిస్తున్న యాతం సౌజన్య అంకితభావం, బోధనా తీరుపట్ల విద్యా మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "మీ వినూత్న విద్యాబోధన పిల్లల సమగ్ర విద్యా, విజ్ఞాన వికాసానికి దోహదపడుతోంది. దీక్షా ఫ్లాట్‌ఫాంలో ఈ–కంటెంట్ తయారు చేయడం, టీచర్ హ్యాండ్‌బుక్ రాయడం, ప్రశ్నాపత్రాల తయారీ, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్‌గా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగంకావడం చాలా సంతోషం. ఎఫ్ఎల్ఎన్, జాదూయి పిఠరా కిట్లను ఉపయోగిస్తూ పిల్లలకి అర్థమయ్యేలా పాఠాలు చెబుతున్న తీరు స్ఫూర్తిగా నిలుస్తోంది. వినూత్న విద్యాబోధన, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఎలా తయారు చేయాలి? కిట్లు ఎలా ఉపయోగించుకోవాలి? అనే అంశాలపై చేసిన వీడియోలను 'సౌజన్యటీఎల్ఎం' అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేసి కోట్లాదిమందికి చేరుస్తున్న సౌజన్య టీచర్‌కు హృదయపూర్వక అభినందనలు" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.



# రైతన్నకు పంచసూత్ర సంక్షేమం

- నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అంశాలపై ఫోకస్
- రైతు మీసం మెలేసే రోజులు రాబోతున్నాయి
- మొంథా తుఫాన్ బాధిత రైతులకు త్వరలో రూ.390 కోట్లు ఇస్తాం
- రెండోవిడత అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధుల విడుదలలో సీఎం చంద్రబాబు
- 46,85,838మంది రైతులకు రూ.3,135 కోట్ల మేర లబ్ధి

కమలాపురం/ కడప జిల్లా (చైతన్య రథం): వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసేందుకు... అన్నదాతకు అండగా నిలిచేందుకు.. పంచసూత్ర ప్రణాళికతో వెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగు ఐటీ నిపుణులకు ఎంత మంచిపేరు ఉందో... ఏపీ రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా అదేస్థాయిలో గుర్తింపు రావాలని సీఎం చంద్రబాబు చెప్పారు. కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రిలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండోవిడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. రెండోవిడత చెల్లింపుల్లో భాగంగా రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేశారు. రచ్చబండలో పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు విధానాలు అవలంభించాలి. సాగులో టెక్నాలజీ వినియోగంపై దృష్టిపెడితే పెట్టుబడి వ్యయం తగ్గుతుంది. మనది రైతు ప్రభుత్వం. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో భాగంగా తొలివిడతలో రూ.3,175 వేల కోట్ల సొమ్మును ఈ ఏడాది ఆగస్టులో జమ చేశాం. రెండు విడతలు కలిపి మొత్తం రూ.6,310 కోట్లు అన్నదాతకు అందించాం. గత ఐదేళ్లకాలంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం నిధులు జమ చేయడం రైతు సంక్షేమంపై ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## పంచసూత్రాల అమలుతో రైతే రాజు

"నీరు సమృద్ధిగా ఉన్నచోటే అభివృద్ధి జరిగింది. రాయలసీమవాసుల కష్టాలు నేను కళ్లారా చూశాను. కరవురహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసి ప్రతి ఎకరాకూ నీరివ్వాలన్నదే నా సంకల్పం. భూగర్భ జలాలు పెంచాలి. ఒకప్పుడు సీమలో 100 అడుగుల కింద నీరుండేది. ఇప్పుడు 7.3 మీటర్లకే నీరు వస్తోందంటే మన దూరదృష్టివల్లే సాధ్యమైంది. ఆనాడు నా నియోజకవర్గం కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి మైక్రో ఇరిగేషన్‌కు వెళ్లాం. భూగర్భ జలాలు పెరిగితే పర్యావరణం కూడా బాగుంటుంది. రాష్ట్రంలో నీటిభద్రత కల్పించేందుకు నిరంతరం పని చేస్తున్నాం. పట్టిసీమ పూర్తిచేసి కృష్ణా డెల్టాకు నీరందించాం. సముద్రంలోకి వృథాగా పోయే వరద నీటిని రాయలసీమ వైపు మళ్లించి రిజర్వాయర్లు నింపాం. హంద్రినీవా ద్వారా సీమకు నీరిచ్చాం. రాష్ట్రంలో 95 శాతం జలాశయాలు నిండాయి. చెప్పిన విధంగా నదుల అనుసంధానం చేసి చూపిస్తాం. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉండబట్టే రైతులకు మేలు జరుగుతోంది" అని సీఎం అన్నారు.




## ప్రకృతి సేద్యం.. డిమాండున్న పంటలు..

"ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లలో మార్పులు వస్తున్నాయి. ఆర్గానిక్ ఉత్పత్తులకు డిమాండ్ పెరిగింది. ఇందుకు అనుగుణంగా మన సాగు పద్ధతులు మారాలి. ప్రకృతి సేద్యం వైపు రైతులు మళ్లాలి. డిమాండ్ ఉన్న పంటలను పండించాలి. రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం జరుగుతోంది. ఇంకో 6 లక్షల ఎకరాలను ప్రకృతి సేద్యం పరిధిలోకి తీసుకువస్తున్నాం. మొత్తంగా 18 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేసే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఒకప్పుడు దేశానికే అన్నం పెట్టిన పంజాబ్ లో ఎరువుల వాడకం విపరీతంగా పెరగడంతో ప్రజలు క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం రసాయనిక రహిత పంటలకే విదేశాల్లో కూడా డిమాండ్ ఉంది. టెస్టింగ్, ట్రేసబులిటీ వంటి అంశాలనేవి ఇప్పుడు దేశ, విదేశాల్లో కీలకంగా మారాయి. అందుకే రైతులు క్రిమిసంహారక మందులు, ఎరువుల వాడకం తగ్గించాలి" అని చంద్రబాబు సూచించారు.

## సాగులో సాంకేతికత పెరగాలి

"వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగాన్నే అగ్రిటెక్ అంటారు. సాగులో సరికొత్త విధానాలను ఎప్పటి కప్పుడు రైతులకు పరిచయం చేస్తాం. ఏ పంటకు డిమాండ్ ఉందో ముందే వివరిస్తాం. అన్నదాతలు వ్యవసాయంలో పాత విధానాల్ని వదిలి కొత్త మార్గాల్ని అన్వేషించాలి. టెక్నాలజీ వినియోగంతో సాగు వ్యయం తగ్గుతుంది. ప్రధాని మోదీ చెప్పినట్టు ప్రకృతి సేద్యంలో ముందుండే రాష్ట్రానిదే భవిష్యత్. నేనూ రైతు బిడ్డనే. వ్యవసాయంలో రాత్రికి రాత్రి మార్పు తెచ్చేస్తామని నేను చెప్పడం లేదు. కానీ సాగు తీరు మారాలనే ఉద్దేశంతో పని చేస్తున్నాం. భూసార పరీక్షలు.. గాలుల గమనాలు... పంటలకున్న డిమాండ్... వాతావరణంలో వస్తున్న మార్పులను, క్రిమీ సంహరక వాడకం, సాగులో డ్రోన్లు, శాటిలైట్ల వినియోగం ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చూస్తున్నాం. రాయలసీమలో డ్రోన్, స్పేస్ సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ సిటీ ద్వారా శాటిలైట్లను అద్దెకు తీసుకుంటాం. వీటిద్వారా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తాం. రైతుల ఆదాయాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా చూస్తున్నాం. అందుకే రైతుల అభివృద్ధికి పంచసూత్రాలు తీసుకొచ్చాం. అలాగే గత ఐదేళ్లలో భూసార పరీక్షలు నిలిపేశారు. మళ్లీ వాటిని మొదలు పెట్టాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ- ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70శాతానికి పెంచాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

## రైతుల కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు

"రైతులకు మరింత ఆదాయం చేకూరేలా రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు సీఐఐ సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకున్నాం. అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈల ఏర్పాటుతో ఫుడ్ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం ఇస్తున్నాం. మన రాష్ట్రంలో పండని పంట లేదు. అగ్రికల్చర్, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, సెరీకల్చర్‌లో మనకు తిరుగులేదు. పశుపోషణ, పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో మనం ముందున్నాం. రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా, కోస్తా ఆక్వా హబ్ గా తయారవుతోంది. అరకులో కాఫీని ప్రోత్సహిస్తున్నాం. మనం తీసుకున్న చర్యలతో కోకో ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రంగా ఏపీగా నిలిచింది. కోనసీమలో కొబ్బరి సాగు జరుగుతోంది. మనం పండించే ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి డిమాండ్ వస్తోంది" అని సీఎం వెల్లడించారు.

## సర్కారీ సాయంతో వ్యవసాయాభివృద్ధి

"ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు తక్షణం స్పందిస్తున్నాం. మార్కెట్ ఇంటర్వేన్షన్ ద్వారా రైతులను ఆదుకుంటాం. పంటలకు మద్దతు ధర లేకున్నా... విపత్తులు సంభవించినా... వెంటనే స్పందిస్తున్నాం. ఆ మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం వచ్చాక విపత్తులకు నష్టపరిహం నిమిత్తం రూ. 310 కోట్లు చెల్లింపులు జరిపాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నుంచి రూ.15,955 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేశాం. 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నా మొంథా తుఫానుకు నష్టపోయిన రైతులకు రూ.390 కోట్ల పరిహారాన్ని త్వరలో చెల్లిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.


## సంక్షేమం అందిస్తాం... అభివృద్ధి చేస్తాం

"2024 సార్వత్రిక ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత బస్సు, దీపం -2, ఎన్టీఆర్ భరోసా పించన్లు, మెగా డీఎస్సీవంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశాం. విధ్వంస, ఆటవిక పాలన ఎలా ఉంటుందో గత పాలనలో చూశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. విశాఖ భాగస్వామ్య సదస్సులో 613 ఎంఓయూలు చేసుకున్నాం. వీటి ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగాలు వస్తాయి. రాయలసీమను పారిశ్రామిక హబ్‌గా తయారుచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా అడుగులు వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.









కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రిలో రైతులతో కలిసి ఉద్యాన పంటలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ప్రకృతి సేద్యంపై వివరాలను గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. మహిళా కూలీలతో కాసేపు ముచ్చటించారు.












# అభివృద్ధిలో చంద్రబాబు అన్ స్టాపబుల్

- నూతన విధానాలు, ప్రమాణాలే ఆయనకు కొలమానాలు
- ఎక్స్‌లో ట్వీట్ చేసిన దిగ్గజ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర
- అది తన బాధ్యతంటూ సీఎం చంద్రబాబు వినమ్ర సమాధానం



అమరావతి (చైతన్య రథం): సామాజిక మాధ్యమాల్లో అత్యంత క్రియాశీలకంగా ఉండే దిగ్గజ పారిశ్రామికవేత్త మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో అన్ స్టాపబుల్ అంటూ ట్వీట్ చేశారు. ఆయన్ను ఆపగలిగేవారు ఎవరూ లేరని కొనియాడారు. ఈ మనిషి తిరుగులేని శక్తి ..దశాబ్దాలుగా ఆయన అభివృద్ధి విధానాలకు ఆకర్షితుడిని అవుతున్నాను అంటూ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు నూతన విధానాల్ని తీసుకురావటంతోపాటు తనతోపాటు తన చుట్టూ ఉన్నవారందరి ప్రమాణాలనూ ఎప్పుడూ పెంచుతూ ఉంటారని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. అభివృద్ధిపట్ల చంద్రబాబు తన ఆసక్తిని ఏమాత్రం సడలనివ్వకుండా నూతన విధానాలు, ప్రమాణాలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారని ఆనంద్ మహీంద్రా తన ట్వీట్‌లో పేర్కొన్నారు. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన 30వ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులకు సులభతరమైన వాతావరణం కల్పించేందుకు ఎస్క్రో విధానం ప్రవేశపెడతామంటూ సీఎం చంద్రబాబు మాట్లాడిన వీడియోను దీనికి జత చేశారు. ఆనంద్ మహీంద్రా ప్రశంసలపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా ప్రతిస్పందించారు. భారత్ అద్భుతమైన వృద్ధి దశలోకి ప్రవేశిస్తోందని.. ఈ సమయంలో విధానాల రూపకర్తగా భారతీయుల్లోని పారిశ్రామిక వ్యవస్థాపక శక్తిని వెలికి తీయటమే తన బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు దిశగా కొత్త మార్గాలను, నూతన ప్రత్యామ్నాయాలను వారి ముందు ఉంచుతూ వాటిని అన్‌లాక్ చేయటమే కర్తవ్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. దేశ ప్రగతిలో తనవంతు పాత్రను పోషిస్తున్నానని తెలిపారు. గత కొన్ని దశాబ్దాలుగా మహీంద్రా గ్రూప్ దేశానికి అందిస్తున్న సేవలు, భాగస్వామ్యం అమూల్యమైనవని .. ఆంధ్రప్రదేశ్‌కు స్వాగతించేందుకు ఎదురుచూస్తున్నా నంటూ ఎక్స్‌లో సీఎం స్పష్టం చేశారు. భారత పారిశ్రామికరంగంలో అత్యంత ప్రభావవంతమైన పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఎక్స్ వేదికగా చేసే పోస్టులు నిత్యం చర్చనీయాంశం అవుతాయి. ఆనంద్ మహీంద్రా చేసిన ట్వీట్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిస్పందనపై దేశవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, నెటిజన్లు పెద్దఎత్తున స్పందించారు.

# నేడు బిహార్‌కు చంద్రబాబు, లోకేష్

- నితీష్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం
- హాజరవుతున్న ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్



అమరావతి (చైతన్య రథం): బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్‌కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20న చంద్రబాబు, లోకేష్ బిహార్ వెళ్లనున్నారు. బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్‌కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరవుతారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించడం తెలిసిందే. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు.

243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14న లెక్కించారు. ఎన్నికల్లో బిహార్ ఓటరు ఎన్డీయేకు వరుసగా మరోసారి పట్టంగట్టారు. జేడీ (యూ) అధినేత నితీశ్‌కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. అందుకోసం రాజధాని పాట్నాలో ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. సీఎం నితీశ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్టీల అధినేతలు, మిత్రపక్షాలతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోపాటు ఆయన కేబినెట్ సహచరులంతా హాజరువుతారని సమాచారం. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీఎత్తున ప్రముఖులు వస్తుండడంతో.. పాట్నాలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.







కమలాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, అధికారులు







# యువతే.. భారత భవిష్యత్!





- ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ దూరదృష్టి
- భాషా, సంస్కృతి ఐక్యతకు ప్రతీక ఈ వర్శిటీ
- పరిస్థితులు కఠినంగా ఉన్నా.. రాష్ట్రాన్ని నిలబెడుతున్న చంద్రబాబు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ సక్సెస్
- మూడు రోజుల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు
- సమాజాభివృద్ధికి యువత ముందుకు రావాలి
- ద్రావిడ వర్శిటీ విద్యార్థులతో భేటీలో నారా భువనేశ్వరి

కుప్పం (చైతన్య రథం): యువత సమాజ హితానికే సోషల్ మీడియా వినియోగించాలని, దేశ రక్షణకు ముందుకు రావాలని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. బుధవారం నుంచి కుప్పం పర్యటనలో భాగంగా తొలిరోజు ద్రావిడ యూనివర్సిటీలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన కళాశాల రోజులను గుర్తుచేసుకున్నారు.

## దేశ రక్షణకై ముందుకు కదలండి

"మిమ్మల్ని చూస్తుంటే మా కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయి. ఆ రోజులు మళ్లీ రావు. చదువుకునేవాళ్లం, అప్పుడప్పుడు బంక్ కొట్టేవాళ్లం, సినిమాలు చూడడానికి వెళ్లేవాళ్లం. నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని మధుర క్షణాలవి. భారతదేశపు భవిష్యత్ నాయకులు మీరంతా. మన దేశాన్ని ముందుకు తీసుకెళ్లేది మీరే. మనం ఏ పార్టీకి చెందినవాళ్ళమనేది, ఏ కులం, మతం, రంగు, భాషకు చెందినవాళ్లమనేది ముఖ్యం కాదు. దేశాన్ని కాపాడి, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. నేడు దేశంలో నెలకొంటున్న పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. ఇది మన పని కాదు, పోలీసులు చూసుకుంటారు, ఇంటెలిజెన్స్ వర్గాలున్నాయి కదా! అని అనకోకూడదు. ఒక పౌరుడిగా దేశం కోసం, రాష్ట్రం కోసం, ప్రజల కోసం మనం ఏం చేయాలనేది యువత ఆలోచించాలి. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేస్తోంది. మాకు మన రాష్ట్ర అభివృద్ధి, ప్రజలు శ్రేయస్సే ముఖ్యం. యువత.. ముఖ్యంగా విద్యార్థులైన మీరు, ఈ క్షణంనుంచే దేశానికి మేలు చేసే దారిలో నడవాలి. చెడుదారిలో వెళ్ళడం కాదు, ఇతరులకు మంచి చేయాలని తపనపడండి" అని పిలుపునిచ్చారు.

## ద్రావిడ భాష ప్రతిష్టతను పెంచిన ఎన్టీఆర్

"ఈరోజు నేను రాజకీయవేత్తగా రాలేదు. నా సమాజం, నా రాష్ట్రం, నా దేశాభివృద్ధి గురించి ఆలోచించే ఒక బాధ్యతగల కార్పొరేట్ పౌరురాలిగా వచ్చాను. ఒక విధేయ భార్యగా, బాధ్యతగల తల్లిగానూ నా పాత్ర ఉంది. కానీ ఈరోజు మీ ముందుకు నేను ముఖ్యంగా 'ఒక తల్లి'గా వచ్చాను. ఈ మహా సంస్థ స్థాపన నందమూరి తారకరామారావు దూరదృష్టి. ఆయన తెలుగు, ద్రావిడ భాషలకు ప్రతిష్ట తీసుకొచ్చిన వ్యక్తి. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు సహకరించి ఆయన కలను సాకారం చేశాయి. ద్రావిడుల మధ్య ఉన్న భాషా సాంస్కృతిక ఐక్యతకు ఇది ప్రతీక. జాతి, మతం, రంగు, భాష -ఇలాంటి భేదాలు మనల్ని విడదీయకూడదు. మనమందరం భారతీయులమే. దీన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. తెలుగు భాషపై, ద్రావిడ సంస్కృతిపై ఎన్టీఆర్‌కు ఎంత ప్రేమ ఉందో అందరికీ తెలిసిందే. కుప్పం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గం. నలభై ఏళ్లకు పైగా ఎన్టీఆర్, చంద్రబాబు తెలుగు ప్రజల ఆశలు, అంచనాలు, అభివృద్ధి ఈ మూడూ అందించడానికి కృషి చేశారు. వారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ భుజాల మీదా ఉంది. ఈ ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రావిడ భాషలు, భాష విజ్ఞానం, చరిత్ర, సాహిత్యం, తత్వశాస్త్రం, గిరిజన అధ్యయనాలు, సమాజ శాస్త్రం, మానవశాస్త్రం, కంప్యూటర్ సైన్స్‌వంటి అనేక రంగాల్లో విద్యను అందిస్తూ ఒక జ్ఞాన స్తంభంలా నిలుస్తోంది. రెగ్యులర్ క్లాసులకు రావడానికి సాధ్యంకాని వారికి డిస్టంట్ విద్యా అవకాశాలు కూడా ఇస్తోంది" అని భువనేశ్వరి పేర్కొన్నారు.

## కష్ట సమయాల్లో మీరిచ్చిన ధైర్యం వెలకట్టలేనిది

"నాడు రాష్ట్రాభివృద్ధికై ఎన్టీఆర్ వెలిగించిన ఆ దీపాన్ని ఈరోజు ఇక్కడి వరకు తీసుకువచ్చింది చంద్రబాబు నాయుడు. పరిస్థితులు ఎంత విపరీతంగా ఉన్నా ఆయన మనోధైర్యం ఎప్పుడూ తగ్గలేదు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన పడిన శ్రమ, అది ఆయన దేశభక్తి, నిబద్ధత, కష్టపడి పనిచేసే నైజం, విలువలు అన్ని రాష్ట్ర పునర్నిర్మాణానికి నాంది పలికాయి. అధికారంలో ఉన్నా, లేకున్నా ఎన్నడూ మనోధైర్యాన్ని కోల్పోలేదు. విమర్శలు వచ్చినా, విపత్తులు ఎదురైనా ఆయన సహనంతో ముందుకు సాగారు. విజయం మాత్రమే నాయకుడిని కొలిచే ప్రమాణం కాదు, కష్టకాలంలో చూపిన వ్యక్తిత్వమే అసలైన కొలమానమని తెలుగు ప్రజలు నిరూపించారు. మా జీవితంలో ఎన్నడూ మర్చిపోలేని ఘటన ఒకటి జరిగింది. రాజమండ్రి జైలులో చంద్రబాబును నిర్బంధించినప్పుడు, యావత్ దేశ ప్రజలు వచ్చి నిలబడ్డారు. ఆ ప్రేమ, ఆదరణ మా కుటుంబానికి అపారమైన ధైర్యమిచ్చింది. నాయకుడిగా ఆయన చేసిన కష్టం ప్రజలు మరిచిపోలేదు. ఆ రోజున ప్రజలు చూపిన ప్రేమ జీవితాంతం మాకు మరపురాని ఋణం" అని భువనేశ్వరి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు మాత్రమే కాదు, ఈ దేశ ప్రజలందరికీ మా కుటుంబం తరపున పాదాభివందనాలు అన్నారు.

## సోషల్ మీడియాను మంచికి వినియోగించండి

"టెక్నాలజీ మనల్ని కలిపేందుకు వచ్చిందనుకున్నాం. కానీ అది మనల్ని నిశ్శబ్దంగా దూరం చేస్తోంది. 4నుండి 6 ఇంచ్‌ల స్క్రీన్‌లలో మనిషి జీవించడం మొదలైంది. తల్లిదండ్రులతో మాట్లాడటం తగ్గింది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో హృదయానికి హృదయం కలిసే సంభాషణలు ఏమైపోయాయి. నేను సోషల్ మీడియా చెడు అని అనడం లేదు. ప్రపంచంలో ఏమి జరుగుతోందో తెలుసుకోవడం మంచిదే. కానీ మనం దానిలో మునిగిపోతూ, మన పక్కనేవున్న వారితో మాట్లాడటమే మర్చిపోతున్నాం. ఒకే ఇంట్లో నివసించే కుటుంబం సభ్యులు కూడా, ముఖం చూసి మాట్లాడకుండా మెసేజులు పంపుకుంటున్నారు. ఇదే మన మధ్య ఉన్న అనుబంధాన్ని డిస్టర్బ్ చేస్తున్నది. నేను మీ అందరికీ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, టెక్నాలజీని దుర్వినియోగం చేయొద్దు. మంచివాటికి వినియోగించండి, సమాజ అభివృద్ధికి ఉపయోగించండి. మనిషిని దగ్గర చేసేది సందేశాలు కాదు.. మనసుతో మాట్లాడే మాటే. ఈ రోజుల్లో ఒంటరితనం ఒక మహమ్మారి లాంటిదైపోయింది. ఒకరినొకరు చూడకుండా, వినకుండా, తోడుగా ఉండకుండా మనుషులు రోజులు గడిపేస్తున్నారు. మనమందరం ఎదుర్కొంటున్న, ఇంకా ఎదుర్కోబోతున్న సవాళ్లు ఎంతో పెద్దవి. ప్రపంచం మన కాళ్లకింద నిశ్శబ్దంగా మారిపోతుంది. ఎప్పుడూ విడదీయలేదు అనుకునే బంధాలను కూడా టెక్నాలజీ దుర్వినియోగం దెబ్బతీస్తోంది. మన సమాజ బట్టలోని నూలు దారాలు క్రమంగా సడలిపోతున్నాయి. మన జీవితంలో అనిశ్చితి పెరిగింది. అందుకే నేను మనందరికీ, ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న యువతకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి సమయంలో దేశ, సమాజ క్షేమం కోసం మీరు ముందుకు రావాలి. భయం, విభజన ఇవి మన మనసులను అస్థిరం చేస్తున్నాయి. కలపాల్సింది బదులు విడదీయడానికి ప్రయత్నించే శక్తులు మన మధ్య పెరుగుతున్నాయి. ఈరోజు మన దేశం ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ప్రజలు, సమాజంలో విశ్వాసాన్ని మళ్లీ నిర్మించాలి. ఒత్తిడిలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించాలి. విభజన చెందిన సమాజాన్ని మరోసారి ఒకటిగా నిలబెట్టాలి. ఈ మార్గం కష్టం అనిపించినా, మన జాతీయ స్వభావం మనకు చూపిన విలువలను గుర్తు చేసుకుంటే దారి స్పష్టమవుతుంది. దేశభక్తి, నిజాయితీ, కష్టపడి పనిచేయడం. ఇవి దూరంలో ఉన్న ఆదర్శాలు కావు. సమాజం పునర్నిర్మాణానికి అవే బలమైన పునాది" అని భువనేశ్వరి విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## తోటివారికి సాయపడే తత్వం ఉండాలి

"మనందరిలో సాయం చేసే గుణం, గౌరవం, మానవత్వంవంటి మంచి గుణాలున్నాయి. మనం సౌకర్యం కోసం కాకుండా నిజాయితీ కోసం నిలబడితే, మనకేం సంబంధం లేదని పక్కకు తప్పుకోకుండా మనుషులుగా స్పందిస్తే, మనకే లాభం వచ్చే పనులు కాకుండా మన చుట్టూ ఉన్నవారికి ఉపయపడే పనులు చేస్తే, అప్పుడు ప్రపంచానికి మనం ఎలాంటి మనుషులమో తెలుస్తుంది. మన సమాజంలో చాలామంది చిన్న చిన్న సేవలు చేస్తున్నారు. అది ఏదైనా సరే పెద్ద పని కావాల్సిన అవసరం లేదు. బాధలో ఉన్నవారికి అండగా నిలబడటం, అవసరమైనప్పుడు ముందుకు రావడం ఇవన్నీ హృదయంతో చేస్తున్నారు. ఎలాంటి ప్రతిఫలం వస్తుందో అన్న ఆశ లేకుండా చేస్తున్నారు. మనసుతో చేసిన మంచి పని ఎప్పటికైనా ఒకరోజు మనకి తిరిగొస్తుంది. అది ఒక కరుణగా రావచ్చు, దీవెనగా రావచ్చు, అవకాశం రూపంలో రావచ్చు. ఇదే మనల్ని ముందుకు నడిపిస్తుంటుంది. అందుకే మనకు పాడైపోయిన దాన్ని మళ్లీ సరిచేసే శక్తి ఉంది. మనలో కలిగిన విభజనను మళ్లీ ఐక్యతగా మార్చే శక్తి మనలోనే ఉంది. మన విలువలకు తగ్గ భవిష్యత్తును మనమే నిర్మించగలమనే ఆశ నాకు ఉంది. ముందున్న మార్గం సులభం కాదు. కానీ మన బలం, మన ఏకత్వం, మన నిబద్ధత, మన విలువలకు కట్టుబాటు, రేపు మంచి జరుగుతుందన్న నమ్మకం. ఇవి ఏ కష్టాన్నైనా జయించగలవు. ఇవి మనలో ఉన్నంతవరకు మనం భవిష్యత్తును ఎవరూ ఆపలేరు. పని చేయడం, కష్టపడడం ఇవి మాత్రమే మన మంత్రం. దానికి ఎలాంటి షార్ట్‌కట్ లేదు" అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## నమ్మకం, పట్టుదలతో పని చేయండి

"మనందరికీ ఒక విజన్ ఉంటుంది. దాన్ని చేరుకోవాలంటే ఆలోచన, పట్టుదల, సహనం తప్పనిసరి. జీవితం ఎప్పుడూ సూటిగా ఉండదు. ప్రతి ఒక్కరు ఏదో ఒక అడ్డంకి తప్పనిసరిగా ఎదుర్కొవాలి. కానీ మనం పడిన కష్టాలే మనల్ని మరింత బలంగా మార్చుతాయి. మన కోసం ఒకరు నిజంగా నిలబడ్డా చాలు, ఆ ఒక్క నమ్మకమే మనల్ని ముందుకు నడిపిస్తుంది. మనసులో మంచి సంకల్పం ఉంటే, కాలం కూడా మనకు కలిసివస్తుంది" అని పేర్కొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం

"ప్రజల కోసం అలుపెరగకుండా చంద్రబాబు గారు పనిచేస్తూ జీవితం గడిపారు. "ఇన్ని వాగ్దానాలు చేశారు. ఇవన్నీ ఎలా సాధ్యమవుతాయి?" అని నేను ఆయన్ని ఎన్నోసార్లు అడిగాను. అప్పుడు చెప్పిన సమాధానం ఒక్కటే.."నేను రాష్ట్రం కోసం పనిచేస్తాను. డబ్బు తెస్తాను. నా ప్రజలను చూసుకుంటాను" అని ఆయన అన్నప్పుడు ఆయన నాకు భర్తగానే కాకుండా, ఒక బాధ్యతగల భారతీయుడిగానూ కనిపిస్తారు. ఆయనకు దేశంలోనే ఉన్నత పదవులను ఆఫర్ చేశారు. కానీ ఆయన దృష్టి మాత్రం ఎప్పటికి ఒకటే. అదే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి. మన రాష్ట్రం గత ఐదేళ్లు అనుభవించిన ఇబ్బందులు అందరికీ తెలుసు. ఆ కాలం ఇప్పుడు ముగిసింది. ఇప్పుడు మంచికాలం మొదలైంది. ప్రజల ప్రభుత్వం తిరిగి వచ్చిందని చెప్పుకోవచ్చు. ఎందుకంటే పెట్టుబడిదారులకు నాయకత్వంపై నమ్మకం తిరిగి వచ్చింది. అందుకే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడుల వరద వస్తుంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులోనే రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దీంతో 16 లక్షల ఉద్యోగాలు సృష్టించబడతాయి. గూగుల్ విశాఖలో రూ.1.33 లక్షల కోట్లతో భారీ ఏఐ సిటీని నిర్మిస్తోంది. మిట్టల్ గ్రూప్స్ రూ.1.40 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ పెడుతోంది. బీపీసీఎల్ నెల్లూరులో రూ.94 వేల కోట్లతో రిఫైనరీ ఏర్పాటు చేస్తోంది. కుప్పంలో ఏకకాలంలో ఏడు పరిశ్రమలు, రూ.2,203 కోట్లు, 22,330 ఉద్యోగాలు వచ్చాయి. భోగాపురం విమానాశ్రయం 2026లో, పోలవరం 2027లో పూర్తవనున్నాయి. అమరావతి 2029లో సిద్ధమవుతుంది. లోకేష్‌ను కూడా ప్రత్యేకంగా అభినందించాలి. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం ఆయన బాధ్యత. ఆయన కూడా రేయింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నారు" అని అన్నారు.

## పోరాటాలను ఎదుర్కొని నిలబడాలి

"పదవులు వస్తాయి.. పోతాయి. డబ్బు వస్తుంది.. పోతుంది. కానీ మనం పడిన కష్టం, పొందిన గౌరవమే మనల్ని నిలబెడతాయి. పట్టుదలతో ఎదగండి. కష్టాల్లోనే మన సంకల్పం పెరుగుతుంది. వ్యతిరేక పరిస్థితుల్లోనే మన గౌరవం వెలుగుతుంది.

ప్రతి మనిషి జీవితంలో కనిపించే పోరాటాలు ఉంటాయి, కనిపించని పోరాటాలు ఉంటాయి. అవి మనల్ని తీర్చిదిద్దే గురువులు. పర్వతంలాంటి నమ్మకం, సముద్రంలాంటి ప్రేమ, సూర్యుడిలాంటి సేవ, ఈ మూడు ఉంటే మన జీవితం ముందుకు సాగుతుంది. జీవితాన్ని సింపుల్‌గా ఉంచండి. మంచితనంతో ఉంచండి. ఇతరులకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండండి. గౌరవంతో జీవించండి" అని విద్యార్థులకు భువనేశ్వరి సందేశమిచ్చారు.

చైతన్యరథం









పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని మోదీకి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. విమానాశ్రయంలో ప్రధానిని స్వాగతించిన మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్‌యాదవ్ తదితరులు.

# స్వావలంబనే సంకల్పం!

- మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళల ఆర్థిక పరిపుష్టే చంద్రబాబు లక్ష్యం
- కుప్పం నియోజకవర్గ పర్యటనలో భువనేశ్వరి వెల్లడి



కుప్పం (చైతన్య రథం): మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, మహిళలకు అవకాశాలు ఇవ్వాలే కానీ అద్భుతాలు సృష్టిస్తారని నారా భువనేశ్వరి అన్నారు. మహిళలు వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా బలోపేతం కావడం కోసమే సీఎం చంద్రబాబు డ్వాక్రా స్థాపించారని, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. నాలుగు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా తొలిరోజు మహిళా పారిశ్రామికవేత్తలతో నారా భువనేశ్వరి సమావేశమయ్యారు.

## ఎలీప్ కృషి అభినందనీయం

"మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడంలో ఎలీప్ కృషి ఎంతో ఉంది. రమాదేవి ఆమె టీం సభ్యులంతా ఎలీప్ ద్వారా అనేకమంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దారు. అందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చంద్రబాబు చేతులమీదుగా ఎలీప్ ప్రారంభమైంది. ఎలీప్ నా కళ్ల ముందు పుట్టి ఎదిగింది. మహిళా పారిశ్రామికవేత్తల కోసం కుప్పంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా తయారై మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. మహిళా శక్తి అనేది గొప్పది. కుప్పం నియోజకవర్గంలో ఎలీప్ సంస్థ బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎంతోమంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది" అని భువనేశ్వరి ప్రశంసించారు.

## డ్వాక్రాతో మహిళా జీవితాల్లో వెలుగులు

చంద్రబాబు మహిళాభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చారు. మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలనేదే ఆయన ఆశయం. మహిళా గ్రీన్ పార్క్, మహిళా శక్తి భవన్ అనే రెండు ముఖ్యమైన వ్యవస్థలను కుప్పానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా డ్వాక్రా మహిళలు ఎదగాలి. రమాదేవి చెప్పినట్లుగా 14 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు మహిళలకు ఉపయోగపడతాయి. ఈ ప్రాసెసింగ్‌లో ట్రైనింగ్ ప్రాజెక్టు అనేదాన్ని రమాదేవి ముందుకు తీసుకెళ్తున్నారు. ఇందులో మీరు శిక్షణ పొందిన తరువాత.. దేనిపై ఆసక్తి ఉందో తెలిపితే వారు మీకు అందులో శిక్షణనిస్తారు. దీనిపై ఏకాగ్రత కనబరచాలి. అన్నీ చంద్రబాబో, మరెవరో చూసుకుంటారని అనుకోకూడదు. మీకు కూడా ఆసక్తి ఉండాలి. నాకు ఇది అవసరం, నేను ఈ పని చేయగలనని మీరు అనుకోవాలి. ఏదో శిక్షణ తీసుకుంటున్నామంటే తీసుకుంటున్నామనే భావన కలగకూడదు. అప్పుడే ఇది పెద్ద ప్రాజెక్టుగా తయారౌతుంది.

మహిళల్లో ఆసక్తి పెరగాలి. మీలో స్ఫూర్తి రావాలి. స్ఫూర్తి వస్తేనే మహిళలు ముందుకు వెళ్లగలరు. ట్రైనింగ్ ఇచ్చినా మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుంది. స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ద్వారా మన గోల్స్‌ను చేరుకోవడానికి జీఎస్ అనసూయ డెయిరీ ప్రొడెక్ట్స్ వంటివి అనేకం వచ్చాయి. ఎటువంటి పరిస్థితుల్లో మీరు డ్రాప్ అవుట్ అవ్వకూడదు. కష్టాలను ఫేస్ చేయాలి. ఫ్యామిలీలో, బిజినెస్‌లో అనేక సమస్యలు ఎదురౌతుంటాయి. వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి. గృహిణిగా ఉండిపోవాలనే భావన వీడాలి. ఆ కాలం వేరు, ప్రస్తుత పరిస్థితులు వేరు. నేటి యుగంలో మహిళలు కూడా బాగా చదువుకొని ఉద్యోగాలు చేస్తూ వారి కాళ్లమీద వారు బతుకుతున్నారు. ధైర్యంగా పని మొదలుపెట్టాలిగానీ విజయం తప్పక వరిస్తుంది అని హితవు పలికారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం కేటాయించిన స్థలాలను నారా భువనేశ్వరి పంపిణీ చేశారు. అనంతరం మల్లప్పకొండపై కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎన్డీయే.. రైతు పక్షపాతి!

- **అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మంత్రి ఆనం**
- **సోమశిల హై లెవెల్ కెనాల్‌కు కృషి చేస్తానని హామీ**



ఆత్మకూరు (చైతన్య రథం): రైతాంగ సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరులో జిల్లాస్థాయి అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ రెండో విడత నగదు పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించారు. దేవాదాయ మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జేసి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో పావని, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌నుంచి ప్రధాని నరేంద్ర మోడీ, కడప జిల్లా పెండ్లిమర్రి నుంచి సీఎం చంద్రబాబు అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ నిధులను రైతు ఖాతాలకు జమ చేశారు. కార్యక్రమాలను ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు వీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 46.22 లక్షలమంది రైతులకు రూ.3,077 కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేశారని, జిల్లాస్థాయిలో 1,95,866 మంది రైతులకు రూ.130.20 కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 34,223మంది రైతులకు రూ.22.95 కోట్లు లబ్ది చేకూరనుందని మంత్రి వివరించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు అన్నివిధాల అండగా ఉంటూ, ఎన్నికల హామీ మేరకు రెండో విడత కూడా అన్నదాత సుఖీభవ నిధులను సీఎం జమ చేశారని చెప్పారు. రైతుసంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకి మనమంతా తోడుగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం పిలుపునిచ్చారు.

### సోమశిల హై లెవెల్ కెనాల్‌కు కృషి చేస్తా

ఆత్మకూరు, ఉదయగిరి మెట్టప్రాంత రైతుల కోసం సోమశిల హైలెవెల్ కెనాల్ పనులను మొదలు పెట్టేందుకు, ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి కృషి చేస్తానని మంత్రి ఆనం చెప్పారు. ఈ రెండు ప్రధాన సమస్యలపై సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, సీఎం దృష్టికి తీసుకెళ్లి వీటి సాధనకు కృషి చేస్తామన్నారు. సోమశిల హైలెవెల్ కెనాల్ పూర్తయితే మర్రిపాడు వరకు సోమశిల జలాలతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని, ఈ కాలువ ద్వారా 90 వేలమంది జనాభాకు తాగునీరు, 65 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి అన్నారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామని మంత్రి ఆనం చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి పథకాలను సీఎం చంద్రబాబు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. కష్టకాలంలో ఒక్కొక్క రైతుకు 7వేలు ఇవ్వడం శుభపరిణామంగా అభివర్ణించారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్రాన్ని సీఎం ముందుకు నడిపిస్తున్నారని ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. తొలుత అన్నదాత సుఖీభవ... పీఎం కిసాన్ మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు.

# ఏపీలో వినూత్న విద్యా సంస్కరణలకు పునాది

- **ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా విద్యాశాఖ**
- **ఫిన్‌లాండ్ విద్యా నమూనా అమలుకు సన్నాహాలు**
- **ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై ఆ దేశంలో అధ్యయనం**
- **వివరాలు వెల్లడించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు**



అమరావతి(చైతన్యరథం): విద్యారంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఫిన్‌లాండ్ విద్యా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ పాఠ శాల విద్యాశాఖ, కళాశాల, సాంకేతిక విద్యాశాఖల ఉన్నత స్థాయి అధికారుల ప్రతినిధి బృందం ప్రత్యక్షంగా అధ్యయనం చేసింది. ఈ సందర్భంగా అక్కడి అనుభవాలు, వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, మానవ వనరుల అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ నేతృత్వంలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల బృందం.. కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయ్‌రామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, సాంకేతిక విద్య కమిషనర్, ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ జి.గణేశ్‌కుమార్, గారు, క్రిస్టెల్ కౌమే (సీనియర్ ఎకానమిస్ట్, సౌత్ ఆసియా రీజియన్, ప్రపంచబ్యాంకు) ఫిన్‌లాండ్‌లో విస్తృత అధ్యయన పర్యటన చేశారు. ఈ పర్యటన రాష్ట్ర విద్యా విధానంలో కీలక సంస్కరణలకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఫిన్లాండ్ విద్యా వ్యవస్థలోని ఆదర్శ సూత్రాలు

పర్యటనలో భాగంగా పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఉన్నతాధికారుల బృందం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విద్యా వ్యవస్థను పర్యవేక్షించే ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్, హెల్సింకిలోని వల్లైలా ప్రైమరీ స్కూల్‌ను, అర్వొటీలో 'డేకేర్ వర్టియోక్యులా' సందర్శించింది. అనంతరం EDUFI కీలక నిపుణులతో సమావేశం జరిగింది.

**ఉపాధ్యాయులపై విశ్వాసం:** ఫిన్‌లాండ్‌లో బోధన అనేది అత్యంత ప్రతిష్టాత్మకమైన వృత్తిగా పరిగణిస్తారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు కూడా 5 సంవత్సరాల మాస్టర్ డిగ్రీ తప్పనిసరి. ఇక్కడ తనిఖీలు, ర్యాంకింగ్ వంటి వ్యవస్థలు లేవు. ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలు, మూల్యాంకనాలను స్వయంగా నిర్ణయించుకునే పూర్తి స్వయంప్రతిపత్తి కలిగి ఉంటారు.

**సమానత్వం-సంక్షేమం:** ఉచిత ప్రాథమిక విద్య, 1943 నుండి అమలులో ఉన్న ఉచిత పాఠశాల భోజనం, ప్రామాణిక పరీక్షలు లేని మూల్యాంకన విధానం (Only Formative Assessment) వంటి అంశాలు విద్యార్థి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయి.

**ఆట-ఆధారిత అభ్యాసం:** హెల్సింకి విశ్వవిద్యాలయంలోని ప్లేఫుల్ లెర్నింగ్ సెంటర్, వర్టియోక్యులా డేకేర్ సందర్శనలు, "ఆట అనేది అభ్యాసానికి మాధ్యమం, విరామం కాదు" అనే సూత్రాన్ని రుజువు చేశాయి. పూర్వశిశు విద్యలో 'డాన్సింగ్ మౌస్ ఎమోషన్ బోర్డు' వంటి సాధనాలు పిల్లల భావోద్వేగ అక్షరాస్యతను పెంచడం వంటివి అద్భుతంగా ఉన్నాయి.

పరిపాలనా వికేంద్రీకరణ: ప్రిన్సిపాల్‌కు పూర్తి పరిపాలనా అధికారం ఇవ్వడం, మున్సిపాలిటీలు కేవలం నిధులు, మౌలిక సదుపాయాలకు మాత్రమే పరిమితమై బోధనలో జోక్యం చేసుకోకపోవడం ఇక్కడి విజయ రహస్యంగా వెల్లడైంది.

### ఏపీ విద్యా సంస్కరణలపై ప్రశంసలు

EDUFI నిపుణులు ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలను ప్రశంసిస్తూ ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం నుంచి పునాది విద్య వైపు మారాలనే లక్ష్యాన్ని అభినందించారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఒక అంగన్వాడీ చొప్పున రాష్ట్రంలో ఫిన్నిష్ తరహా 'ఆట-ఆధారిత అభ్యాసం' నమూనాలో పూర్తిగా మార్చేందుకు పైలెట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని కార్యదర్శి కోన శశిధర్‌కు ప్రతిపాదిం చారు. ఈ ప్రాజెక్టు అమలు చేయడానికి EDUFI పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్వశిశు విద్యను పటిష్టం చేసి, భవిష్యత్ తరాలకు మెరుగైన పునాదులు వేయడానికి మార్గం సుగమం చేస్తుంది. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ విద్యా చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలవ నుందని, ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా పయనించ డానికి దోహదపడుతుందని ప్రతినిధులు బృందం తెలిపారు.

### ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల్లో దేశానికి ఆదర్శంగా నిలవాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో "అమరావతి నాలెడ్జ్ సిటీ" స్థాపనతో పాటు ఉన్నత విద్యారంగంలో జరుగుతున్న సంస్కరణ లను బలోపేతం చేయడానికి కళాశాల విద్య, సాంకేతిక విద్యా అధికారుల బృందం ఫిన్లాండ్‌లోని ప్రముఖ సంఎలు ఆల్టో యూని వర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ హెల్సింకి, యూనివర్సిటీ ఆఫ్ టర్కు, హెల్సింకి సెంట్రల్ లైబ్రరీ Oodiలను సందర్శించింది.

### పరిశీలించిన అంశాలివీ..

- యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ హెల్సింకిలో కళల విద్యలో ఉత్తమ పద్ధతులు, స్టూడియో ఆధారిత బోధన, ఆడిషన్/ పోర్ట్‌ఫోలియో ఆధారిత ప్రవేశాలు, మెంటార్‌షిప్ ఆధారిత శిక్షణ, క్రియేటివ్ స్టార్టప్‌ల కోసం ప్రీ-ఇంక్యుబేషన్ హబ్ తదితర అంశాలపై అధ్యయనం చేశారు.
- ఆల్టో యూనివర్శిటీలో డిజైన్ ఫ్యాక్టరీలో విభాగాల అనుసంధానం, ఓపెన్ ప్రోటోటైపింగ్ ల్యాబ్స్, స్టార్టప్‌లకు మెంటారింగ్ వ్యవస్థ, "స్పేస్ అస్ పెడగోగీ" విధానం వంటి ఆవిష్కరణల గురించి తెలుసుకున్నారు.
- యూనివర్శిటీ ఆఫ్ టర్కులో ఉపాధ్యాయ విద్య నాణ్యత, టీచర్ ట్రైనింగ్ మోడల్ తదితర అంశాలు తెలుసుకున్నారు.

### నైపుణ్యాభివృద్ధి, విదేశీ ఉపాధిపై దృష్టి

- ఎకో ఇంజనీరింగ్ సంస్థతో సమావేశమై ఫిన్లాండ్‌లోని మార్కెట్ అవసరాలను, నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగులకు ఉన్న అవకాశాలను అంచనా వేసింది.
- ఉద్యోగ నియామకాలు దళారులు లేకుండా, ఎటువంటి రుసుములు లేకుండా జరుగుతాయి.
- వలస కార్మికులకు సమాన వేతనం, భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉండటం తప్పనిసరి.
- సాంకేతిక నైపుణ్యంతో పాటు, ప్రాథమిక ఆంగ్ల భాషా పరిజ్ఞానం సరిపోతుంది.
- ఉద్యోగంలో చేరడానికి ముందు ధృవీకరణ పత్రాలు, ప్రాక్టికల్ స్కిల్ టెస్ట్‌లు, శీతల వాతావరణానికి సన్నద్ధత తప్పనిసరి.
- ఈ సమాచారం ఆధారంగా ఏపీఎస్ఎస్‌డీసీ ఫిన్లాండ్‌కు వెళ్లే అభ్యర్థుల కోసం సాంకేతిక శిక్షణ, భాషా నైపుణ్యాలు, సాంస్కృతిక అవగాహన, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక 'విదేశీ ప్లేస్‌మెం ట్ సన్నద్ధతా మాడ్యూల్స్' రూపొందించనుంది.

### అమరావతి నాలెడ్జ్ హబ్‌కు ప్రేరణ

హెల్సింకిలోని సాంకేతికతతో కూడిన, సమాజ కేంద్రీకృతమైన 'ఊడి' (Oodi) లైబ్రరీ, అమరావతిలో ప్లాన్ చేస్తున్న నాలెడ్జ్ హబ్ కోసం ఒక బెంచ్‌మార్క్‌గా నిలవనుంది. ఈ పర్యటన ద్వారా ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ఇన్నోవేషన్ స్ప్రింట్‌లు, డిజైన్ ఫ్యాక్టరీ నమూనా ఆధారంగా పైలట్ ప్రాతిపదికన ప్రోటోటైపింగ్ హబ్‌లను ఏర్పాటు చేయడానికి సంస్థలను గుర్తించనున్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ, ఫిన్నిష్ నేషనల్ ఏజెన్సీ ఫర్ ఎడ్యుకేషన్ మద్దతుతో అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణను మార్చనుంది. ఈ పర్యటన, ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యారంగం, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్చ డానికి విలువైన మార్గాలను, ఆచరణాత్మక వ్యూహాలను అందించనుంది. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఏపీ నిలుస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# కలిసొచ్చిన నాయకత్వం... తరలొచ్చిన పెట్టుబడులు

- ఏపీ 'టెక్స్ టైల్స్'కు మంచిరోజులు
- నూతన పాలసీతో ఏపీ వైపు పెట్టుబడిదారులు
- విశాఖ సీఐఐ సమ్మిట్‌తో పెట్టుబడుల వెల్లువ
- ఐదేళ్ల టార్గెట్‌లో ఇప్పటివరకు 43 శాతం రాక
- సమర్థ నాయకత్వం వల్లే సాధ్యం: మంత్రి సవిత

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కోసం సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ ఓ ఉదాహరణ. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భౌగోళిక పరిస్థితులు, సమర్త నాయకత్వంతో ఏపీకి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఈ సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడు లు పెట్టడానికి ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. వాటిలో రూ.4, 381.38 కోట్లు ఏపీ టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్ట డానికి పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో ఎనిమిది మంది ఇన్వెస్టర్లు ఎంవోయూలు కుదుర్చకున్నారు. ఈ ఒప్పందాలతో టెక్స్ రంగంలో కొత్తగా 6,460 ఉద్యోగాలు ప్రత్య క్షంగా రానున్నాయి. గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన టెక్స్ టైల్స్ రంగానికి ఈ పెట్టుబడులు పునరుత్తేజం కలిగించేవే. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, సవిత కృషితో టెక్స్ టైల్స్ రంగంలో పూర్వ వైభవం నెలకొందనే అభిప్రా యం సర్వత్రా వ్యక్తమవుతోంది. 2024-29 నూతన టెక్స్ టైల్స్ పాలసీ టార్గెట్‌లో 43 శాతం పెట్టుబడులు విశాఖ సమ్మిట్ లోనే రావడం విశేషం.



### వైసీపీ ఐదేళ్ల పాలనలో 'టైక్స్‌టైల్స్' రంగం కుదేల్

దేశ, రాష్ట్రాభివృద్ధిలో పరిశ్రమలు చాలా కీలకం. కానీ గత జగన్ ప్రభుత్వ హయాంలో సరిదిద్దుకోలేని తప్పిదాలు ఫలితంగా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. 2019-24 మధ్య సరైన ప్రోత్సాహకాలు, అప్పటి ప్రభుత్వ విధానాల కారణంగా ఉన్న పరిశ్రమలు తరలిపోగా, కొత్త పరిశ్రమల ఏర్పాటు ఊసేలేదు. ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిం ది. ఏపీ టెక్స్ టైల్స్, అపెరల్, గార్మెంట్స్ పాలసీని 2018-23 ఆనాటి చంద్రబాబు తీసుకొచ్చింది. తరవాత వచ్చిన జగన్ ప్రభు త్వం ఈ పాలసీ కొనసాగింపుపై విధివిధానాలు, మార్గదర్శకాలు రూపొందించకపోవ డంతో ఈ పాలసీ బుట్టదాఖలైంది. మరే నూతన పాలసీ కూడా తీసుకురాకపోవడంతో టెక్స్‌టైల్స్ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. 2024 తరవాత మరోసారి సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో పాటు టైక్స్‌టైల్స్ రంగం ఊపందుకుంది. సీఎం చంద్రబాబు నూతన టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకొచ్చారు. ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు పెట్టుబడులు, రెండు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఈ పాల సీని రూపొందిం చారు. దీనిలో భాగంగా ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ పార్టనర్ షిప్ సదస్సులో ఎనిమిది ఎంవోయూ లతో రూ.4,381.38 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

### 5 జిల్లాల్లో పరిశ్రమలు...6,460 ఉద్యోగాలు

విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఎనిమిది ఎంవోయూలతో అయిదు జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. టెక్నికల్ టెక్స్‌టైల్స్, రీసైక్లింగ్, గార్మెంట్స్, సిల్క్, అప్పెరల్స్ రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టడానికి ఇన్విస్ట ర్స్ ఆసక్తి చూపారు. విశాఖపట్నం, చిత్తూరు, గుంటూరు, శ్రీ సత్యసాయి, అనకాపల్లి జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ముందుకొచ్చారు. విశాఖపట్నంలో రూ.4 వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఫిన్లాండ్‌కు చెందిన ఇన్ఫినిటెడ్ ఫైబర్ సంస్థ ముందుకొచ్చింది. ఈ సంస్థ దుస్తుల రీసైక్లింగ్‌లో పెట్టుబడులు పెట్టనుంది. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 360 మందికి ఉపాధి లభించనుంది. చిత్తూరు జిల్లా గంగ్రాజుపల్లిలో బెంగుళూరుకు చెందిన జీనియస్ ఫిల్టర్స్ సంస్థ రూ.120 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనుంది. ఈ సంస్థ వల్ల ప్రత్యక్షంగా 250 మందికి ఉపాధి లభించనుంది. శ్రీ సత్యసాయి జిల్లా హిందూ పురంలో అరవింద్ అపెరల్ పార్క్ రూ.20 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ సంస్థ ఏర్పాటుతో రెండు వేల ఉద్యోగాలు రానున్నాయి. గుంటూరులో వామిని ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.35 కోట్లు మే పెట్టుబడులు పెట్టనుంది. ఈ సంస్థతో గుంటూరులో రెండు వేల మందికి ఉపాధి లభించనుంది. విశాఖపట్నంలో ఎంవీఆర్ టెక్స్ టైల్స్ రూ.105.38 కోట్ల మేర పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ యాజమాన్యం ముందు కొచ్చింది. ఈ సంస్థ ఏర్పాటుతో 900 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అనకాపల్లిలో బీక్యూ టెక్స్ టైల్స్ యాజ మాన్యం రూ.10 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపింది. ఈ సంస్థ వంద మందికి ఉపాధి కల్పించనుంది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కామధేను సటికా సంస్థ రూ.90 కోట్లతో పెట్టుబడులు పెట్టనుంది. ఈ సంస్థ ఏర్పాటుతో 650 మందికి ఉపాధి లభించనుంది. యూకేకు చెందిన ఐఎస్ఎస్ ఎయిర్ వ్యూ సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందు కొచ్చింది. ఏ జిల్లాలో ఈ పరిశ్రమను ఏర్పాటు చేయాలో త్వర లో ప్రభుత్వం ప్రకటించనుంది.

### టెక్స్‌టైల్స్ రంగానికి ఊతం : మంత్రి సవిత

విశాఖ పార్టనర్ షిప్ సమ్మిట్ లో చేసుకున్న ఒప్పందాలతో ఏపీ టెక్స్ టైల్స్ రంగానికి ఊతం లభించిందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతోందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రోత్సాహకాలు అందజేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు విజన్, మంత్రి లోకేశ్ సమర్థతతో ఏపీకి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన టెక్స్‌టైల్స్ విధానంతో ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారన్నారు. వారేకాక మరింత మంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఈ పరిశ్రమలను ఆరు నెలల్లో నెలకొల్పనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబు



- రూ.20 వేల సాయంతో హామీ నిలబెట్టుకున్నారు
- గత జగన్ ప్రభుత్వం వారిని దగా చేశారు
- గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(చైతన్యరథం): రైతును రాజుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని మాచవరం మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడత కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ చెక్కులను రైతులకు పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పలు పంటలను పరిశీలించారు. APCNF - RYSS సహకారంతో బొర్రపో తుపాలెం మహిళా రైతు కొక్కా ప్రభావతి పండించిన వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుం దని హామీ ఇచ్చామని, ఆ మేరకు ప్రతి క్షణం రైతులకు తోడుగా నిలుస్తున్నామని తెలిపారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. డ్రిప్ ఇరిగేషన్, జీరో బడ్జెట్ ఫార్మింగ్ వంటి వ్యవసాయ పద్ధతులను కూడా ప్రోత్సహిస్తున్నాం. మచిలీపట్నం నియోజకవర్గంలో అన్నదా త సుఖీభవ ద్వారా 7526 మంది రైతులకు రూ.3.76 కోట్లు, పీఎం కిసాన్ ద్వారా 7217 మంది రైతులకు రూ.1.44 కోట్లు చొప్పున మొత్తంగా రూ.5.21 కోట్లు జమ చేశాం. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని చెప్పుకోవడానికి మొన్నటి మొంథా తుపాను పరిహారం ప్రకటనే ప్రత్యక్ష నిదర్శనం. తుపాను ప్రభావిత కుటుంబానికి రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందించాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో మేము ప్రజల్లోనే ఉండి అండగా నిలిచాం. నియోజకవర్గంలో 11 వేల ఎకరాల్లో పంట నష్టపోయిందని గుర్తించి ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ. 11.42 కోట్లు నష్టపరిహారం ఇవ్వబోతున్నామని తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబు పరిశ్రమలు, పెట్టుబడులు తెస్తుంటే తట్టుకోలేని వైసీపీ బ్యాచ్ ఎలా అరాచకాలు సృష్టించాలి..ఎలా బురద జల్లాలి అని ఆలోచిస్తున్నారు. ప్రజలు వాటిని గమనిస్తు న్నారని తెలిపారు. ప్రతి నాలుగు బాటిళ్లలో ఒకటి కల్తీ అని జగన్ రెడ్డి ఆరోపించాడు. నిరూపించమని చూపించాలని మూడు నెలల క్రితం ఛాలెంజ్ చేస్తే ఇంత వరకు నోరెత్తడం లేదు. ఆఫ్రికాలో కల్తీ మద్యం తయారు చేసిన వ్యక్తి చెప్పిన సాక్షం మేరకు జోగి రమేష్ ను అరెస్టు చేస్తే.. బీసీ కార్డు వాడుకుంటున్నాడు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే చిన్న పిల్లోడిని పెట్రోల్ పోసి తగులబెట్టేస్తే.. అప్పుడు ఈ జోగి రమేష్ ఎక్కడు న్నాడని ప్రశ్నించారు.

# పుట్టపర్తి అభివృద్ధికి సాస్కీ ప్రత్యేక నిధులు

- డిప్యూటీ సీఎం పవన్‌కు ఎమ్మెల్యే సింధూరరెడ్డి కృతజ్ఞతలు
- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం



పుట్టపర్తి (చైతన్య రథం): పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి సాస్కీ పథకంనుంచి రూ.35 కోట్ల నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రహదారి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానించారు. శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన పవన్ కళ్యాణ్‌తో బుధవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని అమడుగూరు, బుక్కపట్నం, కొత్త చెరువు, నల్లమడ, ఓబుల దేవర చెరువు తదితర ప్రాంతాలనుంచి పుట్టపర్తికి చేరే రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ నియోజకవర్గం పరిధిలో 19 రోడ్లు, 72 కిలోమీటర్ల మేర నిర్మించేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నిధులు కేటాయించిన విషయం విధితమే.

# సత్యసాయి జన్మభూమే కాదు కర్మభూమీ ఇదే: రత్నాకర్

పుట్టపర్తి (చైతన్య రథం): పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా జన్మభూమి మాత్రమే కాదు, ఆయన కర్మభూమి కూడా అని సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జె రత్నాకర్ వ్యాఖ్యా నించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహో త్సవాల సందర్భంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ..ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే మానవతా విలువలను ఇక్కడి నుంచే బాబా అందించార న్నారు. సాయి భక్తులు, సేవాదళ్ సభ్యులు, ప్రపంచం నలు మూల నుండి విచ్చేసిన వేలాది భక్తులకు ఆయన ప్రేమపూర్వక అభినందనలు తెలిపారు. బాబా తన భక్తులతో మాట్లాడుతూ ఇచ్చిన మాటలను ఆయన ప్రత్యేకంగా స్మరించుకున్నారు. "సాయి భక్తులకు బాబా ఇచ్చిన వాగ్దానం 'దీవెనలు అందించ డానికి వస్తాను' అని. నేడు ప్రధాని పునీత సందర్శనతో అది నిజమైంది" అని వ్యాఖ్యానించారు. సత్యసాయి విద్యాసంస్థల్లో చదివిన వేలాది విద్యార్థులు నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేస్తున్నారని గర్వంగా తెలిపారు. ఆ విద్యార్థుల్లో చాలామంది ఈ శతజయంతి కార్యక్రమాలకు ప్రత్యేకంగా విచ్చేసి సేవలో పాల్గొనడం బాబా బోధనల మహాత్మ్యమన్నారు. దేశంలోని తల్లులు తమ పిల్లలకు జ్ఞానం, విలువలు అందించాలని బాబా ఎల్లప్పుడూ ఉద్బోధించేవారని గుర్తు చేసుకున్నారు. భగవాన్ బోధించిన ప్రేమ, సేవ, ధర్మం మార్గాన్ని భవిష్యత్ తరాలకు మరింత విస్తరించడం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రధాన ధ్యేయమని, భక్తుల సహకారంతో ప్రపంచమంతటా సత్యసాయి సేవలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని రత్నాకర్ వివరించారు.

### బాబా బోధనలు ప్రభావితం చేశాయి: సచిన్

శతజయంత్యుత్సవాలకు హాజరైన భారతరత్న సచిన్ టెండూల్కర్ బాబాపట్ల తనకున్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ..'ఆయన నాకు చిన్నతనంనుంచే ఒక దైవసంబం ధం లాంటి అనుభూతిని ఇచ్చారు' అన్నారు. "నాకు ఐదేళ్ల వయసులో ఎక్కడికైనా వెళ్లినా ఈ బాలుడు బాల సత్యసాయిలా ఉన్నాడు అని అనేవారు. ఆ మాటలు అప్పట్లో వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా, తరువాత బాబాతో ఏర్పడిన అనుబం ధం ఆ మాటలకు అర్థం చూపింది" అని గుర్తు చేసుకున్నారు. 1990లలో వైట్‌ఫీల్డ్‌లో భగవాన్ సత్యసాయి దర్శనం పొందిన సందర్భాన్ని సచిన్ ప్రత్యేకంగా గుర్తుచేసుకుంటూ "మనం అడగకపోయినా మన మనసులో ఏముందో, ఏ సందేహంవుందో బాబా ముందుగానే చెప్పేవారు. ఇది నమ్మశక్యం కాకపోయినా-నేను అనుభవించిన సత్యం. శారీరక, మానసిక ఆరోగ్యంపై బాబా ఇచ్చిన బోధనలు నా జీవితాన్ని ప్రభావితం చేశాయి" అన్నారు. శతజయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఒక గొప్ప సత్కారం, అదృష్టం, ఆధ్యాత్మిక అనుభూతి అని "బాబా ఆశీస్సులు ఎప్పుడూ మనతో ఉన్నాయి. మమ్మల్ని నడిపిస్తున్నాయి" అని సచిన్ భావోద్వేగంతో వెల్లడించారు.

# రాజమండ్రి ఔటర్ రింగ్‌రోడ్డుపై అధ్యయనం

- మూడేళ్లలో మున్సిపాలిటీల్లో కచ్చా డ్రైన్స్
- నెలలో టీడీఆర్ బాండ్స్ క్లియర్ చేస్తాం
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



రాజమండ్రి(చైతన్యరథం): మున్సిపల్ కార్పొరేషన్, అర్బన్ అథారిటీపై పురపాలక మంత్రి పొంగూరు నారాయణ సమీక్షిం చారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బుచ్చియ్య చౌదరి, బత్తుల బల రామకృష్ణ, కార్పొరేషన్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, అధి కారులు పాల్గొన్నారు. రోడ్లు, డ్రైనేజ్, టీడీఆర్ఎస్, ఎల్ఆర్ఎస్, టీఆర్ఎస్ అంశాలపై చర్చించారు. బొమ్మూరు నుంచి సరస్వతి ఘాట్ వరకు 80 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రతిపాదనలు ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు వ్యయం అవుతుంది. ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలు ఇచ్చారు. మధురపూడి నుంచి కడియం వరకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డుపైన కన్సల్టెంట్ సంస్థతో అధ్యయనం చేయమని చెప్పాం. ఇందుకు కొంత సమయం పడుతుంది. డీటెయిల్‌గా స్టడీ చేయమని ఆదే శించాం. రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో 4 నుంచి 8 అంతస్తు ల మేర నిర్మాణాలు చేశారు. ఆ నిర్మాణాల పక్కనే కచ్చా డ్రైన్స్ ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఈ డ్రైన్స్ పూర్తి చేయాలంటే రూ.29 వేల కోట్లు కావాలి. ఈ డ్రైన్స్ నిర్మాణానికి మూడు ప్రాధాన్యతలుగా విభజించాం. ఎక్కువ నిర్మాణాలు, ప్రజ లు ఉన్న ప్రాంతంలో మొదటి ప్రాధాన్యతగా విభజించాం. ఇళ్ల నిర్మాణం జరిగి ప్రజలు నివసించకపోతే రెండో ప్రాధాన్యతగా విభ జించాం. మిగిలిన ప్రాంతం మూడో ప్రాధాన్యతగా విభజించాం. మొదటి ప్రాధాన్యత 5000 కోట్లు, రెండో ప్రాధాన్యత రూ.5000 కోట్లు, మూడో ప్రాధాన్యత కింద రూ.19 వేల కోట్లు అవుతుంది. రాబోయే మూడు సంవత్సరాల్లో మొదటి ప్రాధాన్యత కచ్చా డ్రైన్స్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మున్సి పాలిటీలు, అర్బన్ అథారిటీలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేయాలని నిర్ణయించాం. రాజమండ్రి పరిధి లో 862 కిలోమీటర్ నిర్మాణం ఉండాలి. అందులో 303 కిలోమీటర్ల మేర ఇంకా నిర్మాణం చేపట్టాలి. అందులో మొదటి ప్రాధాన్యత క్రమంలో 180 కిలోమీటర్లు పూర్తి చేయాలి. ఈ 170 కిలోమీటర్లకు 65 నుంచి 75 కోట్లు వ్యయం అవుతుంది. వెంటనే అంచనా వేస్తే నిధులు విడుదల చేసి ప్రారంభించాలని ఆదేశిం చాం. టీడీఆర్ బాండ్స్ ఇంకా 40 పెండింగ్‌లో ఉన్నాయి. నెల రోజుల్లో పెండింగ్‌లో ఉన్న టీడీఆర్ బాండ్స్ క్లియర్ చేస్తాం. భూ సేకరణ ద్వారా భూమి తీసుకుంటే 21 రోజుల్లో టీడీఆర్ బాండ్స్ ఇస్తాం. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకుని రెగ్యులర్ చేసుకోవచ్చన్నారు. తెలిసో తెలియకో చాలామంది డివియేషన్స్‌తో నిర్మాణాలు చేశారు. డివియేషన్స్ బిల్డింగ్స్‌ను అధికారులు గుర్తించి కూల్చడం జరు గుతుంది. ఇప్పటికే మున్సిపల్ డైరెక్టర్ డివియేషన్స్ చేసిన నిర్మా ణాలు పోల్చటం మొదలుపెట్టారు. ఎవరు ఇబ్బంది పడకుండా ఉండాలని ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ తీసుకొచ్చామని వివరించారు.

# 46.85 లక్షల రైతులకు లబ్ధి

- రైతుకు దన్ను.. అన్నదాత సుఖీభవ
- నేటికి 87వేలకు పైగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం
- రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు
- రూ.16,800 కోట్లు ధాన్యం బకాయిలు ఎగ్గొట్టిన ఘనత వైసీపీదే
- జగన్‌రెడ్డి 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, రూ.20 వేల కోట్లు భారం మోపారు
- అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్



సత్తెనపల్లి (చైతన్య రథం): ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవను అమలు చేస్తున్నామన్నారు. ఈ పథకంతో సుమారు 46.85 లక్షలకుపైగా రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి మండలం, గుడిపూడి గ్రామంలో అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రెండో విడత అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండో విడతగా రాష్ట్రం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని, అన్నదాత సుఖీభవ కోసం ఏడాదికి రూ.10,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్టు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని సుమారు 36,752 మంది రైతులకు రూ.24.07 కోట్లను విడుదల చేశారు.

రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అధునాతన విధానాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి అన్నారు. ఇందులో భాగంగానే ఆధునిక వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందజేస్తున్నారన్నారు. రూ.8 లక్షల విలువైన డ్రోన్‌ను రూ.2 లక్షలకే రైతులకు అందిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా తైవాన్ స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లను 80 శాతం సబ్సిడీకి అన్నదాతకు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు మరింత సబ్సిడీ ఉంటుంద న్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లో చెప్పినవన్నీ చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఒక్క సంతకంతో రూ.3 వేల పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడంతోపాటు ఏడాదికి రూ.33 వేల కోట్లకుపైగా పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నారని వెల్లడించారు.

1.50 లక్షల వితంతువులకు ఒకేసారి కొత్తగా పెన్షన్ మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్, ఏడాదికి మూడు గ్యాస్ సిలండర్ల పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా డీఎస్సీ ద్వారా 16,300 పైగా టీచర్ పోస్టుల భర్తీతో ప్రభుత్వ విద్యా రంగాన్ని ప్రైవేటుకు ధీటుగా బలోపేతం చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏమీ చేయకపోగా ఏదో చేశానంటూ అబద్ధాలను ఇంకా నిజం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖపైనే సుమారు రూ.20 కోట్ల వరకు అప్పుల భారం మోపారని వాపోయారు. అందుబాటులో ఉన్న విద్యుత్ వనరులను, వ్యవస్థలను వినియోగించుకోకుండా.. అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి 9 సార్లు ఛార్జీలను పెంచారన్నారు. దీనితో పాటు ప్రజల నెత్తిన ట్రూ అప్ ఛార్జీల భారం కూడా మోపాడని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. 13 పైసల ట్రూ అప్ ఛార్జీలను తగ్గించి ట్రూ డౌన్ చేసే ప్రయత్నం తాము చేస్తున్నామన్నారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలమైన వ్యవస్థల్నీ మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. 2019 నుంచి 24 వరకు రైతులకు బకాయి పెట్టిన రూ.16,800 కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించడమే కాకుండా ఈ ఏడాదిలో రూ.8000 కోట్లతో వడ్లను కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే వారికి నగదు చెల్లించామన్నారు. బర్లీ పొగాకు రైతులు ఇబ్బంది పడకుండా రూ.270 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వమే బ్లాక్ బెర్లీ పొగాకును కొనుగోలు చేసిందన్నారు. ఐదేళ్లలో కనీసం కిలోమీటర్ రోడ్డును కూడా వైసీపీ ప్రభుత్వం వేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయిలతో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశామని తెలిపారు.

**కూటమిని విమర్శించే అర్హత వైసీపీకి లేదు....**

సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. చేసిన పనులు సరిగా చెప్పుకోలేక, ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోవడంతోనే 2019లో దెబ్బతిన్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈసారి అటువంటి తప్పులు జరగకుండా కూటమి కార్యకర్తలు చూడాలన్నారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామీణస్థాయిలో అభివృద్ధి నినాదాన్ని బలంగా వినిపిస్తే వైసీపీ నేతలకు మాట్లాడే అవకాశం ఉండదన్నారు. ప్రజలు కూడా ఏ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి జరుగుతుందో గమనించాలని హితవు పలికారు. ముందుగా రైతులకు ఉపయోగపడే వివిధ వ్యవసాయ పనిముట్లు, ఆధునిక పరికరాల ఎగ్జిబిషన్ ను ప్రారంభించి, పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ, ఎంపీ కృష్ణ దేవరాయలు, కలెక్టర్ కృతికా శుక్లాతో పాటు రైతులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా చంద్రన్న

- గతంలో ఎన్నడూలేని విధంగా వారికి సాయం
- ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య
- నందిగామలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు



నందిగామ(చైతన్యరథం): రాష్ట్రంలో రైతులు పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు విడుదల కార్యక్రమాన్ని ఒక పండగలా జరుపుకుంటున్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నందిగామలో పాత బస్టాండ్ సెంటర్, బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో బుధవారం జరిగిన పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సభ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ శాఖ, పశువర్ధక శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. అలాగే రైతులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎన్డీయే కూటమి నాయకులు భోజనం చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడు తూ నందిగామ నియోజకవర్గంలో 30,216 మంది రైతులకు రెండో విడతగా పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కింద దాదాపు రూ.20.42 కోట్లు వారి బ్యాంక్ ఖాతాలో జమ అయిన ట్లు తెలిపారు. జగ్గయ్యపేట నందిగామ ప్రాంతాలలో వర్షాల వల్ల పంటలు దెబ్బతిని ఎంతో మంది రైతులు నష్టపోయిన విషయం సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో కలిసి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే రైతులందరికీ మంచి జరుగుతుందని తెలిపారు. అలాగే త్వరలో దేవినేని వెంకటరమ ణ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం అందుబాటులోకి వస్తుంద న్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు సంబంధించి కేంద్ర వ్యవ సాయం మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ త్వరలోనే కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, పోతుల బాలకోటయ్య, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నాగార్జున సాగర్ ఎడమ కాలువ డీసీ చైర్మన్ కోట వీరబాబు, డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, అమ్మవారి టెంపుల్ డైరెక్టర్ మన్నే కళావతి, నందిగామ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఏచూరి రాము, నందిగామ రూరల్ మండలం పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరస్వామి, చందర్లపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ మేకల సుధాకర్, వీరులపాడు మండల పార్టీ ప్రెసిడెంట్ కుంద్రుకుంట శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావులతో పాటు కూటమి నాయకులు, వ్యవసాయశాఖ, అనుబంధ రంగాల అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు

- గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధుల జమ

గోపాలపురం (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలో బుధవారం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటించారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 1,14,991 మంది రైతుల ఖాతాల్లో 76.99 కోట్ల మేర నిధులు జమచేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కేంద్రం ఇచ్చే 6 వేలకు అదనంగా రూ.14 వేలు పెంచి రూ.20 వేలు ఇస్తు న్నాం. జగన్ రైతులకు చెల్లించకుండా ఎగ్గొట్టిన రూ.1674 కోట్ల రూపాయల ధాన్యం బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. నాడు




రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే ధాన్యం మిల్లుల దగ్గర వారాల తరబడి పడిగాపులు పడాల్సి వచ్చే ది. రికార్డు స్థాయిలో 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని తమ ప్రభు త్వం కొనుగోలు చేసిందని తెలిపారు. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోనే నగదు వారి ఖాతాల్లో జమ అయ్యేలాగా నిబంధ నలు పెట్టి నిజమైన ఆర్థిక భరోసా కల్పించాం. ధాన్యం అమ్మే రైతుల కోసం ప్రత్యేకంగా ఏఐ టెక్నాలజీతో టోల్ ఫ్రీ నెంబర్ పెట్టి అండగా ఉన్నాం. సర్వే రాళ్లు, పట్టాదారు పుస్తకాల మీద జగన్ ఫొటో వేసుకుని వందల కోట్లు దుర్వినియోగం చేశాడు. జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి రైతుల భూములు లాక్కొనే ప్రయత్నం చేశాడు. రైతులకు ఆక్సిజన్ లాంటి క్రాప్ ఇన్సూరెన్స్ కూడా గత జగన్ ప్రభుత్వం చెల్లించలేదు. గత ప్రభుత్వంలో కాలు వలు, డ్రైన్‌లలో తూడు, గుర్రపు డెక్క, లాకులు, షట్టర్ల మరమ్మతు లు, పూడికతీతకు సంబంధించి తట్ట మట్టి తొలగింపు పనులు కూడా నోచుకోలేదు. వ్యవసాయంలో రైతుల భాగస్వామ్యం లేకుండా జగన్ సాగునీటి సంఘాల ఎన్నికలను రద్దు చేశాడు. వైసీపీ పాలనలో సాగునీటి సంఘాలు లేక రైతుల ఇబ్బందులను పట్టించు కునే నాథుడే కరువయ్యారు. ప్రాజెక్టులు రిజర్వాయర్లను కాపాడు కోవాలనే ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, తుంగభద్ర గేట్లకు 55 కోట్లు, శ్రీశైలం ప్లంజ్ పూల్, అప్రాన్‌లకు రూ.200 కోట్లు, ధవళేశ్వరం బ్యారేజ్ గేట్లకు రూ.150 కోట్లు కేటాయించాం. ఇరిగేషన్ రంగంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేస్తున్నామని తెలిపారు.

# పథకాల అమలులో నెంబర్ 1 ఏపీ

- రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం
- మంచిని చూసి ఓర్వలేక వైసీపీ నేతల విషప్రచారం
- టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): తోటపల్లిగూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల జమ కార్యక్రమం జరిగింది. సర్వేపల్లి మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ 1గా ఏపీ నిలుస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు అందిస్తున్నాయి. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 28 వేల మంది రైతులు రూ.19.57 కోట్లు అందుకోబోతున్నారు. ఏడాదికి రూ.58.71 కోట్లు పొందుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఈ రోజు రెండో విడత కింద రూ.3135 కోట్లు జమచేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే.. మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తున్నామని తెలిపారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారు. ఆ




ప్రభుత్వంలో వ్యవ సాయ శాఖ మంత్రిగా వెలగబెట్టిన పెద్దమ నిషికి రైతులకు మంచి చేయడం తెలియదు.. అధికారాన్ని అడ్డుగా పెట్టుకుని అడ్డంగా దోచేశాడు..ఇప్పుడు తిన్నది అరగక నోటికొచ్చినట్టు మాట్లాడుతు న్నాడు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే మా ప్రభుత్వ హయాంలో రూ.234 కోట్లు గతంలో కంటే ఎక్కువగా రైతులకు ఇవ్వబో తున్నామని తెలిపారు. నాలుగేళ్లకు కలిపి రాష్ట్రంలో రూ.12,088 కోట్లు ఎక్కువగా అందిస్తాం. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంతో ఆంధ్రప్రదేశ్ రికార్డులు సృష్టిస్తోంద న్నారు. అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా ఉండి ప్రజలకు ఇంత మంచి చేస్తుంటే వైసీపీ కరపత్రిక సాక్షిలో అన్నీ వక్రీకరించే కథనాలే...వైసీపీ నేతల నోటి వెంట పచ్చి అబద్ధాలే. కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు.

# బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి
- రూ.20.29 కోట్ల నిధులు మంజూరు
- రూ.16.85 కోట్లతో 922 బీసీ హాస్టళ్లలో...
- రూ.3.44 కోట్లతో 55 గురుకులాల్లో ఏర్పాటు
- 45 రోజుల్లో ప్రక్రియ పూర్తికి మంత్రి ఆదేశం



అమరావతి (చైతన్య రథం): బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల విద్యార్థుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ.20.29 కోట్లు మంజూరు చేసినట్టు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియను 45 రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించినట్టు వెల్లడించారు. ఈమేరకు బుధవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఎంజేపీ గురుకులాల విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇప్పటికే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు. పరిశుద్ధమైన తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం రూ.20.29 కోట్లు మంజూరు చేశామన్నారు. వాటిలో 922 బీసీ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు రూ.16.85 కోట్లు విడుదల చేశామన్నారు. 109 ఎంజేపీ గురుకులాలకుగానూ 54 గురుకులాల్లో ఇప్పటికే ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. మిగిలిన 55 గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల కోసం రూ.3.44 కోట్లు మంజూరు చేసినట్టు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఆయా గురుకులాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టామన్నారు. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ రాబోయే 45 రోజుల్లో పూర్తి చేయాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలతను ఆదేశించినట్టు మంత్రి సవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన

- ఐసీఎంఆర్ ఆమోదం.. రూ.6.2 కోట్ల మంజూరు
- ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు
- కిడ్నీ రోగులను ప్రాథమిక దశలోనే గుర్తించేలా పరీక్షలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి(చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో అధికంగా ఉన్న కిడ్నీ వ్యాధుల మూలాలపై పరిశోధన చేపట్టేందుకు ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఆమోదం తెలిపిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మూడేళ్ల కాల వ్యవధిలో ఈ పరిశోధన పూర్తిచేసేం దుకు మూడు దశల్లో ఐసీఎంఆర్ రూ.6.2కోట్లను గ్రాంటు రూపంలో ఇస్తుందని ప్రకటించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసరించి వైద్య ఆరోగ్య శాఖ ఉద్ధానంలో పరిశోధన నిమి త్తం ఐసీఎంఆర్‌తో ఈ ఏడాది మార్చి నుంచి జరిపిన సంప్రదిం పులు ఫలించాయని మంత్రి తెలిపారు. ఐసీఎంఆర్ 'డిపార్టుమెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్' కింద పరిశోధన నిర్వహణకు ఇటీవల ఆమో దం తెలపడాన్ని మంత్రి సత్యకుమార్ స్వాగతించారు. శ్రీకాకుళం కిడ్నీ రీసెర్చ్ ప్రాజెక్ట్" పేరుతో జరిగే ఈ పరిశోధ నలో భాగంగా పరీక్షించే వారిలో ఒకటి, రెండు సంవత్సరాల్లో కిడ్నీ వ్యాధుల బారినపడే వారిని గుర్తించి, ముందుగానే చికిత్స అందించేందుకు అవకాశమేర్పడుతుందని పేర్కొన్నారు. అలాగే కిడ్నీ వ్యాధుల మూలాలు కనుగొనడం ద్వారా ఉద్దానం ప్రాంతంలో అవసరమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి వివరించారు. అతి త్వరలోనే పరిశోధన ప్రారంభమవుతుందని తెలిపారు.

### తొలి విడతలో 5,500 మంది రక్త, మూత్ర నమూనాలు

వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి, సీనియర్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రవిరాజ్ మార్గదర్శకంలో ఆంధ్ర వైద్య కళాశాల ద్వారా నెఫ్రాలజీ హెచ్ఓడీ ప్రొఫెసర్ జి.ప్రసాద్ పంపిన ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకుని పరిశోధనకు ఐసీఎంఆర్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఉద్దానంలో శాస్త్రీయ విధానంలో 18 ఏళ్లకు పైబడిన వారి నుంచి రక్త, మూత్ర నమూనాలు సేకరిస్తారు. ఉద్దానం ప్రాంతంలో ర్యాండం కింద తొలి విడదలో 5,500 మందిని ఎంపిక చేసి వారికి రక్త, మూత్ర పరీక్షలు చేస్తారు. మూత్ర నమూనాలను ఆధునిక బయోమార్కర్స్ విధానంలో పరీక్షిస్తారు. దీనివల్ల బాధితులకు ఒకటి, రెండు సంవత్సరాల్లో కిడ్నీ సమస్య ఏ స్థాయిలో రావచ్చున్నది స్పష్టంగా తెలుస్తుంది. ప్రస్తుతం కొత్త మందులు కూడా అందుబాటులోనికి వచ్చాయి. దీనివల్ల బాధితులు ముందుగానే మేల్కొని వ్యాధులు ముదరకుండా (డయాలసిస్, కిడ్నీ మార్పిడి వంటి) జాగ్రత్తపడే అవకాశం ఉందని, ఉద్దానంలో గతంలో అధ్యయనం చేసిన డాక్టర్ రవిరాజ్ తెలిపారు.

### ఆర్ఎన్ఏ సీక్వెన్సింగ్ విధానంలో జన్యు పరీక్షలు

ఆర్ఎన్ఏ సీక్వెన్సింగ్ విధానంలో జన్యుపరమైన పరీక్షలు కూడా ఈ పరిశోధనలో భాగంగా చేస్తామని తెలిపారు. దీనివల్ల బాధితులకు జన్యుపరంగా కిడ్నీ వ్యాధులు వస్తాయా? రావా? అని కూడా తెలుస్తుందని పేర్కొన్నారు. ఉద్దానంలో ప్రతి వంద మందిలో 18 శాతం మంది కిడ్నీ పనితీరు సక్రమంగా లేదని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడ కూడా ఇక్కడ మాదిరిగా కేసులు లేవన్నారు.

### ఆంధ్ర మెడికల్ కళాశాలలో ప్రత్యేక ల్యాబ్

రక్త, మూత్ర నమూనాలు పరీక్షించేందుకు ఐసీఎంఆర్ ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేయబో తుంది. ఇందుకు సంబంధించిన పరికరాలు/యంత్రాలు ఐసీఎం ఆర్ ద్వారా వైద్య కళాశాలకు రానున్నాయి. కొత్తగా సాంకేతిక నిపుణులు, రీసెర్చ్ నిపుణులను నియమిస్తారు. తొలి ఏడాది రూ.3.04 కోట్లు, రెండో ఏడాది రూ.1.75 కోట్లు, మూడో ఏడాది రూ.1.21 కోట్లు చొప్పున ఐసీఎంఆర్ నిధులు మంజూ రు చేస్తుంది. ఈ నిధులతోనే ల్యాబ్ ఏర్పాటవుతుంది. వేతనాలు చెల్లింపులు జరుగుతాయి. ఇతర ఖర్చులు కూడా ఈ



నిధుల నుంచే వినియోగిస్తారు. ఉద్దానంలోని వేరువేరు ప్రాంతాల్లో మట్టి, నీరు, గాలి, వరి, చేపలు, కూరగాయల నమూనాలు సేకరించి కూడా పరీక్షిస్తారు. వీటి ఫలితాలనుసరించి తదుపరి చర్యలు ఉంటాయని మంత్రి తెలిపారు.

### గత ప్రభుత్వంలో అర్థాంతరంగా ఆగిన పరిశోధన

2014-19 టీడీపీ హయాంలో జార్జ్ ఇనిస్టిట్యూట్‌కు పరిశోధన బాధ్యతలు అప్పగించారు. కానీ వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్ల పరిశోధన పూర్తి స్థాయిలో జరగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తిరిగి శ్రద్ధ పెట్టడంతో ఉద్దానం కిడ్నీ వ్యాధి మూలాల పరిశోధనలో మళ్లీ కదలిక వచ్చింది. ఉద్దానం ప్రాం తంలో ఇచ్చాపురం, కవిటి, కంచిలి, మందస, పలాస, వజ్రపు కొత్తూరు, ఇతర మండలాలు ఉన్నాయి.

# రైతులకు మేలు చేసింది కూటమి ప్రభుత్వమే

- గత ప్రభుత్వం అన్నదాతలను మోసగించింది
- నేడు వారి ఖాతాల్లో సుఖీభవ నిధులు జమ
- సమస్యలుంటే గ్రీవెన్స్ మోడ్‌లో పరిష్కరిస్తాం
- చనిపోయిన వారి వారసులకు పథకం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



అన్నమయ్య జిల్లా(చైతన్యరథం): గాలివీడు మండలంలో బుధవారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. రైతులను జగన్‌రెడ్డి మోసం చేశారు..కూటమి ప్రభుత్వం వారికి మేలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమం పేరుతో చేసిన హామీలు అన్నీ మోసపూరితమైనవే. ఏడాదికి రూ.13,500 ఇస్తామని హామీ ఇచ్చి, మూడు దఫాల్లో కలిపి రూ.7,500 మాత్ర మే చెల్లించారని పేర్కొన్నారు. అర్హులైన 64 లక్షల మందిలో, 45 లక్షల మందికి మాత్రమే పథకం వర్తింపజేయడం ద్వారా రైతులను ఇంకోసారి నష్టపరిచారని విమర్శించారు. రైతు కోసం నిజంగా పనిచేసే పథ కం ఏదైనా ఉందంటే అది చంద్రబాబు ప్రారంభించిన 'అన్నదాత సుఖీభవ' పథకమే. రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు అర్హులుగా గుర్తించగా తొలి విడతగా రూ.3,174.43 కోట్లు రైతుల ఖాతాలో జమ అయింది. రెండో విడత నేడు జమ చేసినట్లు తెలిపారు.

**తక్షణ ఫిర్యాదుల పరిష్కారం**

అన్నదాత సుఖీభవ అమలులో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ మాడ్యూల్ ఏర్పా టు చేశాం. ఆగస్టు 3 నుంచి 20 వరకు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి 36,722 మంది కొత్త రైతులను అర్హులుగా గుర్తిం చామని చెప్పారు. కేవైసీ, ఎన్పీసీఐ యాక్టివేషన్ సమస్యలు ఉన్న వారిని విడిచిపెట్టకుండా పునః చేర్పులు చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 47,161 మంది రైతులకు రూ.5,000 చొప్పున జమ చేసి రూ.23.58 కోట్లు విడుదల చేశామని చెప్పారు. రైతే దైవం.. రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. రెండు విడతల్లో కలిపి రూ.6309.44 కోట్లు నేరుగా రైతులకు జమ చేసినట్లు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వానికి రైతుపై ఉన్న నిస్వార్థ నిబద్ధతకు ప్రతీక అని పేర్కొన్నారు. చనిపో యిన అర్హులైన రైతుల వారసులకు డెత్ మ్యూటేషన్ పూర్తి చేసి పథకం వర్తింపజేయాలని ఆదేశాలు. ఎన్పీసీఐ ఇన్‌యా క్టివ్‌గా ఉన్న ఖాతాలు వెంటనే యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖకు సూచనలు చేశారు. అర్హత ఉన్న ఒక్క రైతు కూడా నష్టపో కూడదు. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

# ముందు ప్రొవిజినల్ లిస్ట్ ప్రకటించండి

- మెడికల్ సీట్ల కేటాయింపు ప్రకటన విధానంలో మార్పు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఆదేశం
- పీజీ సీట్ల ప్రవేశాల అమలుకు సన్నద్ధమైన హెల్త్ యూనివర్శిటీ



అమరావతి (చైతన్య రథం): వివిధ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే ముందు ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం అధికారులను ఆదేశించారు. తద్వారా అర్హులైన విద్యార్థులు సీట్లు పొందకుంటే వారు యూనివర్శిటీకి తమ అభ్యంతరాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఇటీవల ముగిసిన గవర్నమెంట్ కోటా ఎంబిబిఎస్ ప్రవేశాల జాబితాల ప్రకటన తుదిదశలో కొందరు విద్యార్థులు తమకన్నా నీట్ పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినవారికి సీట్లు కేటాయించారని అభ్యంతరాలు తెలిపారు. దానికి కారణమైన సాంకేతిక లోపాలను గుర్తించి విశ్వవిద్యాలయ అధికారులు తగు సవరణలు చేయటం జరిగింది. తత్ఫలితంగా సీట్లు పొందినట్లుగా ప్రకటించబడిన వారు ప్రవేశార్హత కోల్పోయి నిరాశకు గురైన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి రాగా, నివారణోపాయంగా మొదట ప్రొవిజనల్ జాబితాలు ప్రకటించి, వాటిపై అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిశీలించిన తర్వాతే తుది జాబితాను విడుదల చేయాలని ఆదేశించారు. అభ్యంతరాలను స్వీకరించడానికి తగు సమయం ఇవ్వాలని కూడా మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో ప్రస్తుతం జరుగుతున్న పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ మొదటగా ప్రొవిజనల్ జాబితాలు ప్రకటిస్తుంది. బిడిఎస్, ఇతర కోర్సుల ప్రవేశాలకు కూడా ఈ విధానాన్ని అవలంబిస్తారు.

### ఇమాములు, మౌజన్లకు

# వేతనాల నిలిపేస్తే కఠిన చర్యలు

- మసీదు కమిటీలను హెచ్చరించిన మైనారిటీ మంత్రి ఫరూక్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మసీదు కమిటీలపై న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇమాములు, మౌజన్ల వేతనాలు నిలిపివేతపై కఠిన చర్యలు తీసుకుంటామని అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లకు పెండింగ్ వేతనాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం రూ.90 కోట్లు మొత్తాన్ని ఈనెల12న విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 11న మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సభికుల హర్షధ్వానాల మధ్య హామీఇచ్చి 24 గంటల్లోపే ఇమాములు మౌజన్ల వేతనాల చెల్లింపుకు రూ.90 కోట్లు విడుదల చేశారు. ఈమేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. నిధులు విడుదల చేస్తూ జీవో జారీ అయినరోజు రాత్రినుంచే మసీదుల కమిటీల బ్యాంక్ అకౌంట్లకు ఇమాములు, మౌజన్ల జీతాల మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా నేరుగా బదిలీ చేసామన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల మసీదు కమిటీల అకౌంట్లో జమ అయిన మొత్తాన్ని ఇమాములు, మౌజన్లకు చెల్లించలేదన్న ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మసీదు కమిటీల ప్రతినిధులు వారి అకౌంట్లకు జమ అయిన వేతనాల మొత్తాన్ని వెంటనే తమ తమ పరిధిలోని ఇమాములు, మౌజన్లకు చెల్లించాలని ఆదేశించారు. అలాచేయని పక్షంలో, మసీదుల కమిటీలపై ఫిర్యాదులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కమిటీలను రద్దు చేయడానికి వెనుకాడబోమని మంత్రి ఫరూక్ ఘాటుగా హెచ్చరించారు.

# 2027 నాటికి టూరిజం హబ్‌గా ఏపీ

- సీఐఐ సమ్మిట్‌లో రూ.18 వేల కోట్ల పెట్టుబడులు
- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ



మంగళగిరి(చైతన్యరథం): విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో రాష్ట్ర దశ, దిశను మార్చే విధంగా పెట్టుబ డులు రావడం జరిగిందని ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో పెట్టుబడులు తీసుకొస్తున్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఎవడికి పుట్టిన బిడ్డరా వెక్కి వెక్కి ఏడుస్తున్నావ్ అన్న చందంగా తయారైం ది. 2014 -19 లో సీఎం చంద్రబాబుని నమ్మి 33 వేల ఎకరాలు రాజధాని కోసం రైతులు స్వచ్ఛందంగా ఇస్తే... రూ.10 వేల కోట్లు రాజధాని నిర్మాణానికి ఖర్చు చేశారు. 2019-24లో రాష్ట్రం తిరోగమనం దిశగా పయనించింది. పరిశ్రమలు పారిపోయే రీతిలో వైసీపీ నేతలు వ్యవహరించారు. మళ్లీ రాష్ట్రానికి సమర్థ వంతమైన నాయకుడుగా ప్రజలు చంద్రబాబుకు నాయకత్వం ఇవ్వడంతో నేడు విశాఖ సదస్సులో లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఎన్నికల ముందు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ అమలుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 20 లక్షల ఉద్యోగాల్లో దాదాపు 80 శాతం ఉద్యోగాల కల్పన విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా జరిగింది. రాష్ట్ర యువత కోసం మంత్రి నారా లోకేష్ దేశవిదేశాలు తిరిగి పెట్టుబడిదారులను రాష్ట్రానికి తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. తొలిరోజే రూ.8.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 12.05 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. విశాఖ సదస్సుకు ముందురోజే రూ.3.6 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల ఉద్యోగాలు కల్పించబడ్డాయి. మొత్తం మూడు రోజుల్లో 613 ఒప్పందాలు కుదుర్చుకోగా రూ.13.61 లక్షల కోట్ల పెట్టుబడులు 16.32 లక్షల ఉద్యోగాలు లభించాయి. విశాఖ సదస్సును అద్భుతంగా రూపకల్పన చేసి 2500 మంది విదేశీ ప్రతినిధులకు ఆతిథ్యం కల్పించడంలో మంత్రి నారా లోకేష్ విజయం సాధిం చారు. కేవలం చంద్రబాబుపై ఉన్న నమ్మకంతోనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చామని అనేక మంది పారిశ్రామిక వేత్తలు తెలి పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను రాష్ట్రంలో నిర్వహిస్తున్నాం. కేవలం విశాఖ మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లా అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడులు సాధించామని వివరించారు.

**అన్ని రంగాల్లో పెట్టుబడులు**

ఏపీ సీఆర్డీయే, ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ, టూరిజం, పరిశ్రమలు వానిజ్యం, ఐటీ ఎలక్ట్రానిక్స్, మున్సిపల్ వంటి 12 రంగాల్లో పెట్టుబడులు వచ్చాయి. కర్నూల్‌లో డ్రోన్ సిటీ, రెన్యూవబుల్ ఎనర్జీ, మ్యానుఫ్యాక్చర్, టెక్స్ టైల్స్ హబ్ గా రాయలసీమను, క్వాంటం, ఆక్వా, ఇండస్ట్రియల్ హబ్, మ్యానుఫ్యాక్చరింగ్, పెట్రో కెమికల్, ఎడ్యూకేషన్, హెల్త్, మెడికల్ హబ్ గా కోస్తాంధ్రను, డేటా టెక్, ఐటీ, ఏఐ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ హబ్ గా ఉత్తరాంధ్రను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని ప్రాంతాలతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ఉద్యోగాలు కల్పించాలని ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చర్యలు తీసుకు న్నారు. పెట్టుబడుల వికేంద్రీకరణ అంటే ఇది. ఇంటికో పారిశ్రా మిక వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు పని చేస్తున్నారు.

**గత ప్రభుత్వంలో టూరిజం రంగం నిర్వీర్యం**

వైసీపీ హయాంలో టూరిజం రంగం నిర్వీర్యం అయింది. టూరిజం అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా ఎత్తలేదు, అభివృద్ధి చేయలేదు. నదుల్లో ఇసుక ఎలా కొల్లగొట్టాలి. నదీ తీర ప్రాంతా ల్లో, సముద్ర తీర ప్రాంతల్లో పేకాట కేంద్రాలను పెట్టాలనే ధ్యాస లో వైసీపీ నేతల తీరు ఉండేది. రుషికొండపై 60 రూములను ధ్వంసం చేశారు. రోజుకు రూ.2 లక్షలు, నెలకు రూ.60 లక్షల ఆదాయం వచ్చే రుషికొండ టూరిజం కేంద్రాన్ని జగన్ తన స్వార్థం కోసం ధ్వంసం చేశాడు. నేడు రుషికొండ భవనాలు దేనికి ఉపయోగపడటం లేదు. మాకు బీచ్ కనిపిస్తే అభివృద్ధి చేద్దామా అనే ఆలోచన వస్తే... వైసీపీ వాళ్లకు బీచ్‌లో ఉన్న వనరులు దోచుకునేందుకు చూశారు. చంద్రబాబు విజన్‌ను చూసి నేడు కమ్యూనిస్టు సోదరులు కూడా కమ్యూనిజం లేదు..ఉన్నదంతా టూరిజం అంటున్నారని గుర్తుచేశారు.

**టూరిజం రంగంలో రూ.18 వేల కోట్ల పెట్టుబడులు**

విశాఖ సీఐఐ సమ్మిట్‌లో రూ.18 వేల కోట్ల ఒప్పందాలు, 97 వేల ఉద్యోగాలు టూరిజం రంగంలో రాష్ట్ర యువతకు రాబో తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సాస్కీ, ప్రసాద్ స్కీమ్‌ల ద్వారా రూ.441 కోట్లతో సూర్యలంక, సింహాచలం, అహోబిలం, అన్నవరం, అఖండ గోదావరి వంటి చోట్ల చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రిసార్ట్‌లను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. విజయవాడ-శ్రీశైలం మధ్య సీ ప్లేన్‌కు కూడా సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర బడ్జెట్‌లో రూ.800 కోట్లు పర్యాటక శాఖకు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన జగన్ అభివృద్ధికి అడ్డుపడుతున్నాడు. విశాఖ సీఐఐ సమ్మిట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుం టుందని మండిపడ్డారు. భారతదేశంలోనే టూరి స్టులను ఆకర్షించే రాష్ట్రాల్లో ఏపీని మొదటి స్థానంలో నిలిపే విధంగా టూరిజం శాఖ పనిచేస్తుంది. ఏపీ టూరిజం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందే విధంగా చంద్రబాబు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షం.. స్పీకర్ అయ్యన్న పాత్రుడు

●నర్సీపట్నం నియోజకవర్గానికి రూ.23.10 కోట్లు విడుదల

●వివరాలను వెల్లడించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం (చైతన్యరథం): రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. బుధవారం అనకాపల్లి జిల్లా, నాతవరం లో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... అర్హత ఉన్న ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం వాటా రూ.2,000, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5,000 కలిపి మొత్తం రూ.7,000లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. గత ఆగస్టులో మొదటి విడతగా రూ.7,000 ఇచ్చామని, మిగిలిన రూ.6,000 త్వరలో మరో విడతలో అందజేస్తామని స్పష్టం చేశారు.

**జిల్లాల వారీగా నిధుల వివరాలు:**

రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు గాను ఈ ఒక్కరోజే రూ. 3,135 కోట్లు విడుదల చేసినట్లు స్పీకర్ తెలిపారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా 2,42,480 మంది రైతులకు సుమారు రూ.158.40 కోట్లు జమ అయ్యాయి. నర్సీపట్నం నియోజకవర్గంలోని 35,040 మంది రైతులకు గాను రూ. 23.10 కోట్లు విడుదలయ్యాయి. నాతవరం మండలంలోని 10,780 మంది రైతులకు నేడు రూ.7.12 కోట్లు వారి ఖాతాల్లో పడ్డాయి. రైతులు ఈ పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ సూచించారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, తద్వారా ఆరోగ్యాన్ని మరియు నేలసారాన్ని కాపాడుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కిమిడి



గరివిడి (చైతన్యరథం): వైసీపీ పాలనలో అన్ని విధాలుగా నష్టపోయిన రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గరివిడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా వారి ఖాతాల్లో నగదు జమ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులే కేంద్రాలకు వచ్చి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో 36 వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కింద రూ.23 కోట్లు నిధులు అందించిన్నట్టు చెప్పారు. రైతును రాజు చేయడమే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ హామీని నిలబెట్టుకున్నాం

● పాలకొండలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన పడాల భూదేవి



పాలకొండ (చైతన్యరథం): నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ- పిఎమ్ కిసాన్ రెండవ విడత పంపిణీ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి పాల్గొన్నారు. వీరఘట్టం మండలంలో జరిగిన అన్నదాతసుఖీభవ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్, టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకంలో భాగంగా అన్నదాతకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం చేస్తామన్న సూపర్‌సిక్స్ హామీని నిలబెట్టుకుంటూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బుధవారం రెండో విడతగా నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు. పాలకొండ నియోజకవర్గానికి మొత్తం 33107 మంది రైతులకు రూ.22.75కోట్ల లబ్దిని రైతులకు వారి ఖాతాలకు జమ చేయటం జరిగిందని తెలిపారు.

# రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలి: ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

● పార్వతీపురంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం పంపిణీ



పార్వతీపురం (చైతన్యరథం): రైతన్న గెలిస్తేనే వ్యవసాయం నిలుస్తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం పార్వతిపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ సాంకేతికత ఎంత పెరిగిన రైతు లేకపోతే పట్టెడన్నం తినలేమని, రైతు లేకపోతే దేశమే లేదని, అటువంటి రైతులను గుర్తించే ప్రభుత్వం ఏదయితే ఉందో అదే కూటమి ప్రభుత్వం అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటి విడతగా రైతులకు 7000, రెండో విడతగా ఇప్పుడు మరో 7 వేల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని, మిగతా 6000 వచ్చే జనవరి నెలలో ఖాతాల్లో వేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉన్నారని అన్నారు. రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం అన్ని రవాణా చార్జీలతో కలిపి కొనుగోలు చేస్తుందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలా కాకుండా మన కూటమి ప్రభుత్వం రైతు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. పార్వతీపురం నియోజవర్గంలోని 25,807 మంది రైతులకు 17 కోట్ల 20లక్షల రూపాయలు రెండో విడత అన్నదాత సుఖీభవ పథకం కింద జమ చేయడం జరిగిందని అన్నారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని, జనవరిలో ఇవ్వబోయే 6000 కౌలు రైతులకు కూడా అందించడం జరుగుతుందని అన్నారు.

# కురుపాంలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన విప్ తోయక



కురుపాం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ-పీయం కిసాన్ రెండో విడత నిధుల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు 2025-26 సంవత్సరానికి రెండో విడతగా రైతులకు వారి ఖాతాలో 7000 జమ చేయడం జరిగిందని తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ 6 వేలు, స్టేట్ గవర్నమెంట్ 14 వేలు కలిపి 3 విడతల కింద సంవత్సరానికి 20,000 రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో 39084 మంది రైతు సోదర, సోదరీమణులకు 26.94 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక్కో రైతుకు ఏడు వేలు చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులనుద్దేశించి చేసిన ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మంచి చేయండి... ఆ మంచే మిమ్మల్ని కాపాడుతుంది

● నియోజకవర్గంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని ఆదేశం



దెందులూరు (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పేదవాడికి కూడా ప్రభుత్వ సామాజిక ఫించన్లు అందించాలని, త్వరలో జరగనున్న కొత్త ఫించన్లు మంజూరు సమయం నాటికి అవసరమైన అర్హుల జాబితాను సిద్ధం చేసి ఉంచాలని, ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది తాము చేసే పనిని ఇష్టపడి చేయాలని తద్వారా గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం, చేసే ఏ పని కూడా వారికి కష్టంగా అనిపించదని, గ్రామాల్లో స్వచ్ఛత సుందరీకరణ విషయంలో స్థానిక అధికారులు, సిబ్బంది కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. దెందులూరులోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం ఉదయం దెందులూరు నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... దెందులూరు నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని అయితే కొంతమంది సిబ్బంది కేవలం ఫోటోలకు మాత్రమే పరిమితమయ్యేలాగా నెలలో మూడో శనివారం మాత్రమే కార్యక్రమాన్ని నిర్వహించి తర్వాత గ్రామాల్లో శుభ్రత స్వచ్ఛత అంశాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇకపై నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో కూడా స్వచ్ఛత కార్యక్రమం చిత్తశుద్ధితో కొనసాగించాలని, ప్రజలను పూర్తిస్థాయిలో చైతన్యం చేసే విధంగా అధికారులు సిబ్బంది గ్రామాల్లో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలని, అందుకోసం ఇకపై ప్రతి శనివారం కూడా దెందులూరు నియోజకవర్గం పరిధిలో ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ దెందులూరు కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో ఊరి బయట బహిరంగ ప్రదేశాలలో చెత్తను పార వేయకుండా పంచాయతీ సచివాలయ సిబ్బంది గ్రామస్తులకు మరింత అవగాహన కల్పించాలని, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారికి జరిమానా కూడా విధించి బహిరంగ చెత్తను నిరోధించాలని అదేవిధంగా గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన నేరం అని అటువంటి వారిని ఉపేక్షించబోమని కూడా సంబంధిత పంచాయతీ సచివాలయ సిబ్బంది గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు.

# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం : మంత్రి నాదెండ్ల



ముదినేపల్లి (చైతన్యరథం): రైతులకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం ముదినేపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదల కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం కౌలు రైతులకు కులాల వారీగా నగదు జమచేశారని, ప్రస్తుతం అర్హతే కొలమానంగా కౌలు రైతులకు త్వరలోనే రూ.20వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తామని తెలిపారు. మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు సత్వరమే పరిహారం అందిస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే వరిలో కొత్త వంగడాలను రైతులు పండించాలని సూచించారు.

# రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం : మద్దిపాటి

గోపాలపురం (చైతన్యరథం): రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3200 కోట్ల నిధులు విడుదల చేసి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ఒక్కో రైతుకు రూ.7 వేల చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయన్నారు. నియోజకవర్గంలో బుధవారం జరిగిన 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, నియోజక వర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి పాల్గొని నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# రైతు జీవితానికి నమ్మకం కూటమి ప్రభుత్వం

● అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన కాకినాడలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం వంచనలతో మోసపోయిన రైతుకు కూటమి ప్రభుత్వం నిజమైన భరోసా కల్పిస్తుందని, సూపర్ సిక్స్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చి నేడు రెండవ విడత నిధులను రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక మండల రెవెన్యూ అధికారి కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు జమ కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొండబాబు రైతులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం జగన్ వంచనలతో రైతులు మోసపోయారని, నేడు కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని, సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా ప్రతి రైతుకు కేంద్రం మాట 2 వేలు రాష్ట్ర వాటా 5 వేలు కలిపి మొత్తం 7,000 వేలు రూపాయలు రైతులు ఖాతాలో జమ చేయడం జరిగిందని, బుధవారం రెండో విడతగా మరో 7,000 వేల రూపాయలు రైతులు ఖాతాలో వేయడం జరిగిందని, రైతులు సంక్షేమం నిజమైన అర్థంలో కాపాడే పథకం అన్నదాత సుఖీభవ అని, పీఎం కిసాన్‌తో కలిపి ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండాలి... విధులు సక్రమంగా నిర్వర్తించాలి

●బైపాస్ రోడ్డులోని 33...57 సచివాలయాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు సక్రమంగా నిర్వర్తించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. స్థానిక బైపాస్ రోడ్డులోని డిఎంహెచ్ స్కూల్ పక్కన ఉన్న 14 (33వ నెంబర్ సచివాలయం), 31 (57వ నెంబర్ సచివాలయం) డివిజన్లకు సంబంధించిన సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని, సమస్యల పరిష్కారం కోసం వస్తుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని, ప్రజా సమస్యల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సదరు సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయా సచివాలయాల్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు.. ఎవరెవరు ఏ విధులు నిర్వర్తిస్తున్నారు... ఏ సమస్యలు వస్తున్నాయి... వాటి పరిష్కారానికి ఏం చర్యలు చేపడుతున్నారు... ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా లేదా అనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టి, ఇతర రికార్డులను పరిశీలించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

# రైతులకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కౌలు రైతులకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామని రూరల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న చర్యలు రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించేలా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మకానికి రైతులు ముందుకు రావడం ఈ ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలో 934 మంది రైతులు 4,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించారని వివరించారు. రైతులు ప్రభుత్వ వ్యవస్థపై చూపుతున్న విశ్వాసం వల్లనే ఈ గణాంకాలు నమోదయ్యాయని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చురుకుగా పర్యవేక్షణ చేస్తోందని, తగిన మద్దతు ధర లభించే ప్రోత్సాహకాన్నీ అందించి వ్యవసాయం గిట్టుబాటు కోసం ఆలోచన చెయ్యడం జరుగుతోందని చెప్పారు. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ యోజన కింద రూరల్ మండలంలో 1,456 మంది రైతులకు రూ.96 లక్షలు, అలాగే కడియం మండలంలోని 3,846 మంది రైతుల ఖాతాలకు రూ. 296 లక్షలు నేరుగా జమ చేయబడినట్లు తెలిపారు. రైతుల భారం తగ్గించే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ జరుగుతోందని, దీనితో రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతు, రైతు కూలీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో పనిచేస్తోందని తెలిపారు.

# ఇది రైతు ప్రభుత్వం... రైతు సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

● అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం నిధుల విడుదలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం



ఏలూరు (చైతన్యరథం): తమది రైతు పక్షపాత ప్రభుత్వమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అన్నారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల సందర్భంగా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే సూపర్ సిక్స్ సహా అన్ని హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో హంగామా చేసి ఏడాదికి రూ.13,500 ఇస్తామని చెప్పి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే ఒక్కొక్క రైతుకు ఏడాదికి రూ. 20వేలు ఇస్తుందన్నారు. మొదటి విడతగా ఈ ఏడాది ఆగస్టులో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7,000 జమ చేయగా, ఇప్పుడు రెండో విడతలో బుధవారం మరో రూ.7,000 జమ చేయటం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46,85,838 రైతుల బ్యాంకు ఖాతాల్లో మొదటి విడతలో ఆగస్టులో రూ.3,174 కోట్లు జమ చేయగా, రెండో విడతలో మరో రూ.3,135 కోట్లు ఇప్పుడు జమ చేయడం జరిగిందని, రెండు విడతల్లో కలిపి ఇప్పటివరకూ మొత్తం 6,309.44 కోట్లు రూపాయలు పెట్టుబడి సాయంగా రైతులకు అందించడం జరిగింది. ఇది దేశంలోనే రికార్డు అని, మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి సహాయం రైతులకు అందించిన ప్రభుత్వం లేదన్నారు.

**రైతు సమస్యల పరిష్కారానికి కృషి**

ఏలూరు పార్లమెంట్ పరిధిలోని పొగాకు, పామాయిల్, కోకో రైతుల ఇబ్బందులను, కొల్లేరు ఆక్వా రైతుల సమస్యలను తాను ఎప్పుడు ప్రస్తావించినా ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్న విధానాన్ని కూడా ప్రజలంతా గమనిస్తూ, ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారాలను నమ్మకుండా రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూటమి ప్రభుత్వానికి మద్దతిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ, రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ లకు ఎంపీ పుట్టా మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రైతును రాజును చేయడమే కూటమి లక్ష్యం

● కొవ్వూరులో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): రైతే రాజు, దేశానికి వెన్నెముఖ్య అనే నినాదంతో దేశ ప్రజల కోసం నిరంతర కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ముగింపు పలుకుతూ, అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ సాయంతో రైతుల జీవనోన్నతికి కొత్త దిశ చూపుతున్న ప్రస్తుత ప్రభుత్వం రైతు క్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని మరోసారి స్పష్టం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతు కుటుంబాలకు సాగు వ్యయాల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు అన్నదాతసుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి అర్హత కలిగిన రైతు కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. యజమాని రైతు కుటుంబాలకు రూ.20,000లు, రూ.6,000 కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా... రూ.14,000 రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. కొవ్వూరు నియోజకవర్గానికి రూ.998.30 లక్షలు అందజేయడం జరిగిందన్నారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన దాట్ల



ఐ పోలవరం (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ రెండవ విడత కార్యక్రమం ఐ పోలవరం మండలం ఐ.పోలవరం గ్రామం మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. "రైతు సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయం. ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయ పథకాలు నేరుగా వారి కి చేరేలా కృషి చేస్తున్నాం. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ వంటి పథకాలు రైతు కుటుంబాలకు స్థిరమైన ఆర్థిక భరోసా ఇస్తున్నామని అన్నారు.

# కులమతాలకు అతీతంగా పేదలకు సాయం అందించాలి : ఎంపీ కేశినేని



మధిర (చైతన్యరథం): కులమతాలకు అతీతంగా విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాలతో పాటు అన్ని విధాలుగా పేదలకు సాయం చేయటంలో ముందుండాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో అబ్బూరి రామకృష్ణ మామిడి తోటలో మధిర కాకతీయ కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనసమారాధనలో ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీకేశినేని శివనాథ్ సంఘం నాయకులు ఘనస్వాగతం పలకటంతోపాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఈ వనసమారాధనలో పాల్గొనటం ఎంతో సంతోషంగా వుందన్నారు. వనసమారాధనలు ఐక్యమత్యం, సోదరభావం పెంపొందించటానికి దోహదపడతాయన్నారు. సేవ రంగంలో వున్న నాయకులు ఇలాంటి సందర్భాల్లో కలిస్తే భవిష్యత్తు ప్రణాళికలు గురించి ఆలోచించుకోవటానికి చక్కటి వేదిక అవుతుందన్నారు. విదేశాల్లో వున్న వారు కూడా సాయం చేసేందుకు ముందురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టిడిపి ఖమ్మం జిల్లా వాసిరెడ్డి రామనాథం, ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జా అజేయ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

**●కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కార్యకర్తల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను స్వీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రతి బుధవారం రోజున కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేతం కోసం, వారి సమస్యలు తెలుసుకునేందుకు "కార్యకర్తలతో ముఖాముఖి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఇప్పటికే మూడు వారాలుగా ఈ కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, సూచనలను తెలియజేస్తున్నారని చెప్పారు. 33వ డివిజన్‌కు చెందిన యూనిట్ ఇన్‌ఛార్జులు బూత్ ఇన్‌ఛార్జులతో కూడా ఈ రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను విన్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

**శంకర్ విలాస్ బ్రిడ్జ్‌పై జరుగుతున్న దుష్ప్రచారం నిరాధారం**

గుంటూరు నగరంలో జరుగుతున్న శంకర్ విలాస్ బ్రిడ్జ్ అభివృద్ధి పనులపై కొంతమంది వ్యక్తులు, రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన ఎంపీ సానా సతీష్, మంత్రి నారాయణ



పెద్దాపురం (చైతన్యరథం): పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోటలో బుధవారం జరిగిన 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్' రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణతో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ పాల్గొన్నారు. కాకినాడ జిల్లావ్యాప్తంగా 1,50,475 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం కింద దాదాపు రూ.99.88 కోట్ల రూపాయల చెక్కును రైతులకు అందజేశారు. పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన 14,921 మంది రైతులకు రూ.10.02 కోట్ల చెక్కును సైతం రైతులకు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12,22,260 మంది రైతులకు కూటమి ప్రభుత్వం రెండో విడత సాయంగా రూ.3,135 కోట్లను అందిస్తుందని, కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని ఎంపీ సానా సతీష్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, ఎమ్మెల్సీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

**●ఎస్సీ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన చీఫ్ విప్ జీవీ**




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ మండలం, జాల్లపాలెం గ్రామంలో ఇటీవల ఇల్లు కూల్చివేతకు గురై తీవ్రంగా నష్టపోయిన ఎస్సీ కుటుంబాలను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వయంగా వెళ్లి పరామర్శించారు. గ్రామస్తులు పరిస్థితిని వివరించగా, బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా వీక్షించిన జీవీ... వారి మనోభావాలను అర్థం చేసుకుని, తక్షణమే ఆర్థిక సహాయం అందజేశారు. మీ బాధను ప్రభుత్వం అర్థం చేసుకుంటుంది. మీకు న్యాయం జరిగేలా నేను పర్యవేక్షిస్తాను". మీరు ఎదుర్కొన్న పరిస్థితి చాలా బాధాకరం. ప్రభుత్వం ఎప్పుడూ పేదల, బలహీనవర్గాల పక్షానే ఉంటుంది. మీకు జరిగిన అన్యాయంపై తక్షణ చర్యలు తీసుకుంటాం. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం, పార్టీ, ప్రజాప్రతినిధులంతా మీ వెంటే ఉంటారు."అని తెలియజేశారు. జీవీ వెంటనే అధికారులకు పునరావాసం, ఆర్థిక సాయం, భద్రతా చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జీవీ పరామర్శ కుటుంబాల్లో ధైర్యాన్ని నింపింది. ఆయన సందర్శనతో గ్రామంలో కొంత ఊరటనలిగింది. అంతేకాక, బాధితులకు ఇచ్చిన సహాయం తక్షణ ఉపశమనం అందించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జీవీ స్పష్టం చేశారు. గ్రామంలో అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దివిసీమ ఉప్పెన మరచిపోలేని గాయం... అశువులు బాసిన వారికి ఘన నివాళి అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర




అవనిగడ్డ (చైతన్యరథం): దివిసీమ ఉప్పెన రాష్ట్ర చరిత్రలో మరచిపోలేని ఒక గాయమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అవనిగడ్డలో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మంత్రి పాల్గొన్నారు. దివిసీమ ఉప్పెనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పించారు. అంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అర్థరాత్రి విరుచుకుపడిన ఉప్పెనతో వేలాది మంది నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. సుమారు 84 గ్రామాలు నామ రూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. ఎక్కడికక్కడ శవాల గుట్టలు పేరుకుపోవడం ఉప్పెన ప్రభావానికి నిదర్శనం. దేవతలు తిరిగాడిన నేలగా పిలుచుకునే ప్రాంతం ఇంకా ఆ పాత గాయాలను నెమరు వేసుకుంటూనే ఉంది. ఇప్పటికీ నాటి ఉప్పెనను తలచుకుంటే నాడు ఉప్పెన నుండి ప్రాణాలతో బయటపడిన వారు వణికిపోతున్నారు. అంతటి విపత్తు సమయంలో మండలి వెంకట కృష్ణారావు అందించిన సేవలను ఈ ప్రాంతం ఎప్పటికీ మరచిపోదు. రేయింబవళ్లు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించారు. మండలి వెంకట కృష్ణారావు చొరవతోనే ఆ ప్రాంతం మళ్లీ కోలుకుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'అన్నదాత సుఖీభవతో' రైతులకు భరోసా.... ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



పెడన (చైతన్యరథం): రైతులు పండించే పంటకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం- పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాని ఇస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం ద్వారా రూ. 6 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. అన్నదాత సుఖీభవ- పిఎం కిసాన్ ద్వారా పెడన నియోజకవర్గంలో 24,202 మంది రైతులకు గానూ 16 కోట్ల 3 లక్షలు నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు రూ.20 వేలు అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

# సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉంది : ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బుధవారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా చినదాసరిపల్లిలో సీఎం చంద్రబాబు పాల్గొన్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. అనంతరం గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 11వేల 168 మంది రైతులకు మంజూరైన రూ.7.44 కోట్ల జంబో చెక్కును రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు...రైతే రాజన్నది మొదటి నుండి టిడిపి సిద్ధాంతమన్నారు.విజన్ ఉన్న చంద్రబాబు నాయకత్వంలో, ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందనడానికి మరో నిదర్శనమే రైతాంగానికి రెండో విడత అన్నదాత సుఖీభవ – పీ.ఎం కిసాన్ నిధులు విడుదల చేయడమేనన్నారు.

# మహానంది మండలంలో అన్నదాత సుఖీభవ కింద రూ.2.84 కోట్లు విడుదల



మహానంది (చైతన్యరథం): నంద్యాల జిల్లా మహానంది మండలంలోని 4200 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.2.84 కోట్ల నిధులు విడుదలైనట్లు మండల వ్యవసాయ అధికారి బి. నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం మహానందిలోని ఎస్వీఆర్ కళ్యాణమండపంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, తహసీల్దార్ పి. రమాదేవి, గోకవరం సింగిల్ విండో చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర రెడ్డి, మండల తెదేపా అధ్యక్షులు కంచర్ల శివశంకర చౌదరి, క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, జనసేన అధ్యక్షులు మా రెడ్డి రామయ్య తదితరులు.. కేంద్రం ద్వారా పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్నదాత సుఖీభవ నిధులను కలిపి మంజూరైన మొత్తాన్ని భారీ చెక్కు ద్వారా విడుదల చేశారు. ఒక్కో రైతన్నకు రూ.7 వేల ప్రకారం పెట్టుబడి సాయంగా విడుదల చేసినట్లు చెప్పారు. రైతన్నలను ప్రభుత్వం ఆదుకుంటున్న తీరును ఎంపీపీ వివరించారు.

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో నల్లారి కిషోర్‌కుమార్



పీలేరు (చైతన్యరథం): పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా రైతుల ఖాతాలో డబ్బు జమచేసే కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ కాయలు పంపిణీ చేశారు.

# యువత వ్యవసాయం వైపు అడుగులు వేయాలి

●అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ 2వవిడత చెక్కుల పంపిణీలో శ్రీరామ్

●ధర్మవరం నియోజకవర్గంలో 39వేల మంది రైతులకు రూ.26.50 కోట్ల లబ్ధి



ధర్మవరం (చైతన్యరథం): వ్యవసాయం అన్నది రోజు రోజుకు తగ్గిపోతుందని... ఇది దేశానికే ప్రమాదకరమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గొట్లూరు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్, హిందూపురం ఎంపీ పార్థసారథి, జనసేన ఇన్ ఛార్జి చిలకం మధుసూదన్ రెడ్డి, రైతులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎంతో ఇబ్బంది పడ్డారని.. అలాంటి కష్టాల నుంచి సూపర్ సిక్స్ అనే ఒక బలమైన అస్త్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. దీనిపై ప్రజలు కూడా నమ్మి కనీవినీ ఎరుగని రీతిలో మనకు విజయాన్నందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టిందన్నారు. ఇందులో భాగంగా పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద మొదటి విడత ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఇప్పుడు రెండో విడత కింద మరో 7వేల రూపాయలు అందుతుందన్నారు. దీనివలన రైతులు జీవితాలు బాగుపడతాయని తాము చెప్పడం లేదని.. కానీ రైతులకు ఎంతో కొంత సాయంగా ఇది ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో వ్యవసాయ భూమి ఎక్కువగా ఉందన్నారు. కానీ ఇటీవల చాలామంది రైతులు వ్యవసాయంలో గిట్టుబాటు ధరలురాక , పంటలు పండక.. సాగుకు దూరమవుతున్నారన్నారు. తమ భూములను ఏవైనా పరిశ్రమలకు ఇచ్చేద్దామా అన్న ఆలోచన ఎక్కువగా ఉందన్నారు. యువత వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ : ప్రత్తిపాటి

చికలూరిపేట (చైతన్యరథం): సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన అన్నదాతా సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రప్రభుత్వ సాయానికి తోడు అదనంగా ఆర్థికసాయం అందిస్తున్నారని, అప్పులు, వడ్డీలు ఇతరత్రా ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం అన్నదాతలకు న్యాయం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రైతులు అన్నదాతా సుఖీభవ కార్యక్రమాన్ని వీక్షించేలా మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయించిన ప్రత్తిపాటి వారితో కలిసి కడప జిల్లా పెండ్లిమర్రిలో ముఖ్యమంత్రి పాల్గొన్న అన్నదాతా సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్ని కాసేపు వీక్షించారు.

# బటన్లు నొక్కి రైతులను మోసం చేసే ప్రభుత్వం కాదు ఇది

●అన్నదాత సుఖీభవ 2వ విడత చెక్కుల పంపిణీలో పరిటాల సునీత

●రాప్తాడు నియోజకవర్గంలో 51,487మంది రైతులకు రూ.35.98 కోట్ల లబ్ధి



గత ప్రభుత్వంలో లాగా ఓవైపు బటన్లు నొక్కి.. ఇంకోవైపు రైతులను మోసం చేసే ప్రభుత్వం ఇది కాదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి గ్రామంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2వ విడత నిధులు విడుదల కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు రైతులు, నాయకులు అంతా ఆకుపచ్చ కండువాలు ధరించి పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేశారు. అనంతరం రైతులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రైతు నాగిరెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజుల్లో చెరువుకు నీరు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే చెరువు నిండటం వలన పొలాలకు వెళ్లే దారుల్లో ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. కల్వర్టులు నిర్మిస్తామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. అనంతరం ఉలవల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు సబ్సిడీపై ఉలవలు అందజేశారు. ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇటీవల ప్రధాని చేతుల మీదుగా సత్కారం అందుకున్న బత్తలపల్లి మండలం రాఘవపల్లికి చెందిన గంగమ్మకు అనే మహిళా రైతును ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అక్కడే గోరుచిక్కుడు, వేరుశనగ, చీనీ వంటి పంటలను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. ప్రస్తుతం పంటల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈరోజు రైతుల కళ్లల్లో ఆనందం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇటీవల 7వేల రూపాయలు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద అందించామని.. ఇప్పుడు మరోసారి 7వేలు అందుతుండటంపై రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. త్వరలోనే మరో 6వేలు కూడా వారికి అందుతుందన్నారు. గత ప్రభుత్వంలో పార్టీలు చూసి పథకాలు అందించారన్నారు. ముఖ్యంగా రైతులకు చేసే సాయం విషయంలో చాలా నిబంధనలు పెట్టడమే కాకుండా కాగితాల్లో చూపి వారిని మోసం చేశారని అన్నారు. ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నదాత సుఖీభవ అందుతోందన్నారు. రైతు సోదరులకు జరిగిన ఈ సహాయాన్ని ఎవరు మర్చిపోవద్దని.. పదిమందికి చెప్పాలని ఆమె సూచించారు. ప్రస్తుతం రైతులంతా ఒకే రకమైన పంటలు సాగు చేసి నష్టపోతున్నారని.. అలా అంతా ఒకే పంట వేయకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉలవలు సబ్సిడీతో అందిస్తోందని... అవసరమైన రైతులు తీసుకోవాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్లు కావాలని వ్యవసాయ శాఖ మంత్రిని అడిగామని.. త్వరలోనే వాటిని అందిస్తామని చెప్పారు.

# రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా ఏపీ ఉందని మాజీ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంతో రైతుల ఖాతాల్లోకి రూ.3135 కోట్లు వేయడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో మూడు విడతల్లో రూ.13,500 ఇస్తే, కూటమి పాలనలో రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇవ్వడం గమనర్హమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న మంచిని చూసి కడుపు మంటతో వైసీపీ నేతలు రగిలిపోతున్నారని అన్నారు. బుధవారం తోటపల్లి గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధుల రెండో విడత పంపిణీ కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ రెండో విడతలో కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు రైతులకు అందిస్తున్నాయని, ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 28 వేల మంది రైతులు రూ.19 కోట్ల 57 వేలు అందుకోబోతున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా మా రైతులు ఏడాదికి రూ.58.71 కోట్లు పొందుతున్నారని, రాష్ట్ర స్థాయిలో రూ.3,135 కోట్లు ఈ పథకం ద్వారా రైతులు అందుతున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో కలిపి రూ.13500 ఇస్తే, మా కూటమి ప్రభుత్వంలో రూ.20 వేలు ఇస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మూడు వాయిదాల్లో రూ.13,500 ఇస్తే... తాము రెండు విడతల్లోనే రూ.14 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. మరో రూ.6వేలు మూడో విడతలో అందించబోతున్నామని, రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు నోరు పారేసుకుంటున్నారని సోమిరెడ్డి మండిపడ్డారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కోసం ఏపీ ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, తల్లికి వందనం పథకాన్ని వైసీపీ ప్రభుత్వంలో ఒక్క బిడ్డకే పరిమితం చేస్తే, మా కూటమి ప్రభుత్వంలో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నామన్నారు. ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు.

# అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి కృతజ్ఞతగా రైతుల పాలాభిషేకం



చిత్తూరు (చైతన్యరథం): రెండువ విడత అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాలో నగదు జమ చేసినందుకు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం తవణంపల్లి మండలం జొన్నగురకల గ్రామంలో రైతులు సచివాలయం వద్ద పెద్దఎత్తున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఎన్నికల హామీలలో రైతులకి పంట సహాయం కింద రూ.20,000 జమ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఆగస్టు 2 తేదీన మొదటి విడత 7000 రూపాయలు జమ చేస్తే.. బుధవారం నవంబర్ 19న 46 రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షలకు పైబిలుకు ఖాతాలో రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగింది. 46వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టి రైతులకు అండగా ఉండాలని... రైతు ప్రభుత్వం కాబట్టి రైతులకి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం వాటా 2000 రూపాయలు జమ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో 13000 ఇవ్వడానికి కూడా మీన వేషాలు లెక్కించిన పరిస్థితుల్లో బుధవారం అలవోకగా రైతులు తలుపు తట్టి 20000 రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం కింద జమా చేయడంతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. కృతజ్ఞతగా రైతులు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, బీసీ సెల్ నాయకుడు రామచంద్ర, నియోజకవర్గం పార్లమెంట్ మైనార్టీ సెల్ నాయకుడు షబ్బీర్, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి జైపాల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరిప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# జీ20 సదస్సుకు మోదీ..

**- 21న దక్షిణాఫ్రికా పయనం**

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికా పర్యటన ఖరారైంది. ఈనెల 21 నుంచి 23 వరకూ జోహాన్స్‌బర్గ్‌లో జరగనున్న జీ20 లీడర్స్ సమ్మిట్‌లో ప్రధాని పాల్గొంటారు. ఇందుకోసం ఈనెల 21న ప్రధాని దక్షిణాఫ్రికా వెళ్తున్నట్టు విదేశాంగ శాఖ బుధవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. ఇది గ్లోబల్ సౌత్‌లో వరుసగా జరుగుతున్న నాల్గవ జీ20 సదస్సు అని, ఈ సదస్సులో జీ20 ఎజెండాపై భారతదేశ దృక్పథాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారని పేర్కొంది. కాగా, జీ20 సదస్సులో జరిగే మూడు సెషన్లలోనూ ప్రధాని మాట్లాడే అవకాశం ఉంది. సమ్మిళిత, సుస్థిర ఆర్థికాభివృద్ధి, విపత్తు ప్రమాద తగ్గింపులో జీ20 కంట్రిబ్యూషన్, వాతావరణ మార్పులపై సదస్సులో చర్చించనున్నారు. కీలక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్), కృత్రిమ మేథస్సు (ఏఐ)పై కూడా ఒక సెషన్ జరగనుంది. జీ20 సదస్సుకు హాజరయ్యే పలువురు నేతలతో ప్రధానమంత్రి ద్వైపాక్షిక సమావేశాలు జరిపే అవకాశం ఉందని, ఇండియా-బ్రెజిల్-సౌత్ ఆఫ్రికా (ఐబీఎస్ఏ) లీడర్ల సమావేశంలోనూ మోదీ పాల్గొంటారని ఎంఈఏ తెలిపింది.

## కొందరి ఉగ్రకుట్రలకు కశ్మీరీలందరినీ బాధ్యులను చేయొద్దు..

**- జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన**



న్యూఢిల్లీ: ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు ఘటన అనంతరం కశ్మీర్‌లోని వైద్యులు, దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న కశ్మీరీ విద్యార్థులను అనుమానంగా చూస్తుండటంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తుల ఉగ్రవాద చర్యలకు కశ్మీరీ ప్రజలందరిని బాధ్యులను చేయడం సరికాదని, ఎక్కడ తమను బాధ్యులను చేస్తారోననే భయంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కూడా కశ్మీర్ ప్రజలు భయపడుతున్నారని అన్నారు. 'ఢిల్లీ ఘటనకు ఏ కొద్దిమందో బాధ్యులు. కానీ మేమంతా (కశ్మీరీలు) బాధ్యులమనే వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితి గురించి మేము ఏమి చెప్పాలి? అది (పేలుళ్ల) ఢిల్లీలో జరగ కుండా ఉంటే ఇక్కడ (కశ్మీర్) జరిగి ఉండేది. బాంబు పేలుళ్లు, పౌరలను చంపడం ఆగిపోలేదు. ఇవి ఆగాలి. కశ్మీర్‌లో ఎంతో రక్తపాతం చూశాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలను కశ్మీర్ బయటకు పంపేందుకు తల్లిదండ్రులెవరూ ఇష్టప డటం లేదు. ప్రతిచోటా జనం కశ్మీరీలను అనుమానంగా చూస్తున్నారు. వారిపై బురద చల్లుతున్నారు' అని ఒమర్ అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రిజిస్టర్ అయిన కారుతో ఢిల్లీకి వెళ్తే అది కూడా ప్రస్తుతం నేరంగా పరిగణిస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తాను జమ్మూకశ్మీర్ నెంబర్ ఉన్న వాహనంతో ఢిల్లీకి వెళ్లాలంటే ఎక్కడ ఆపి తనిఖీలు చేస్తారోనని భయపడుతున్నట్టు చెప్పారు.

### ఫరూక్ వివాదాస్పద వ్యాఖ్యలు

ఢిల్లీ పేలుడు ఘటనపై ఒమర్ అబ్దుల్లా తండ్రి, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైట్ కాలర్ వైద్యులు ఈ మార్గాన్ని ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చింది? దీనికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులను ఈ ప్రశ్నలు అడగాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. రెండు దేశాలు (భారత్-పాక్) తమ సంబంధాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. స్నేహితులను మార్చవచ్చు కానీ పొరుగువారిని మార్చలేమంటూ మాజీ ప్రధాని వాజ్‌పేయి చెప్పిన మాటలనే తాను పునరావృతం చేయాలని అనుకుంటున్నానని పేర్కొన్నారు. దేశంలో మళ్లీ ఉగ్రదాడుల నేపథ్యంలో మరో ఆపరేషన్ సిందూర్ ఉంటుందేమోనని అన్నారు.

# రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నగదు జమ

**- చెన్నైలో ప్రారంభించిన ప్రధాని మోదీ**



చెన్నై: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి 21వ విడత డబ్బులను ప్రధాని మోదీ విడుదల చేశారు. తమిళనాడు పర్యటనలో ఉన్న ప్రధాని.. డీబీటీ పద్ధతిలో లబ్ధిదారులైన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఇప్పటివరకు 20 విడతలుగా పీఎం కిసాన్ డబ్బులు వేసిన కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు 21 విడత నిధులను రైతుల ఖతాల్లోకి బదిలీ చేసింది. బుధవారం నాడు తమిళనాడులో కోయం బత్తూరులో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. ఈ పర్యటనలోనే పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారాయన. దేశ వ్యాప్తంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.18 వేల కోట్లకు పైగా నిధులు జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని.. వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలని రైతులను సూచించారు. అధిక రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూమి సారం దెబ్బతింటుందన్నారు.

రైతులు సేంద్రీయ వ్యవసా యానికి మొగ్గు చూపాలన్నారు. సేంద్రీయ వ్యవసా యంతో భూసారం పెరగడంతోపాటు.. అన్ని రకాలుగా మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను సైతం ఎదుర్కునే అవకాశం ఉంటుందన్నారు ప్రధా ని. దేశ రైతులు తృణ ధాన్యాలను పండించడంపై ఫోకస్ పెట్టాలని ప్రధాని పిలుపునిచ్చారు. రైతులకు అండగా నిలిచే ఉద్దేశంతో పంట పెట్టుబడి సాయం కింద ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. 2019లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 6 వేలు మూడు విడతల్లో రూ. 2 వేలు చొప్పున విడుదల చేస్తోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ. 3.70 లక్షల కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పుడు 21వ విడత నిధులను విడుదల చేశారు.

# సీఎంగా పదోసారి..నేడు నితీశ్ ప్రమాణం





పాట్నా: జేడీయూ సుప్రీం నితీశ్‌కుమార్ ఎన్డీయే నేతగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బీహార్ ముఖ్య మంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది. పాట్నాలోని గాంధీ మైదానంలో గురువారం మధ్యాహ్నం 11.30 గంటలకు నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఎన్డీయేకు చెందిన 202మంది ఎమ్మెల్యేలు మధ్యాహ్నం 3.30 గంటలకు పాట్నాలో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో నితీశ్‌ను ఎన్డీయే నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి తదితరులు హాజరయ్యారు. నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యే లంతా బలపరిచారు.

### బీజేపీకే డిప్యూటీ సీఎం పదవులు

నితీశ్ కుమార్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి కొత్త ప్రభుత్వంలో అదే పదవుల్లో కొనసాగనున్నారు. పాట్నాలో బుధవా రం ఉదయం జరిగిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ సమావేశం లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.గురువారం నాడు జరిగే ఎన్డీయే ప్రభుత్వ ప్రమాణ స్వీకారంలో సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా తిరిగి డిప్యూటీ సీఎంలుగా ప్రమాణం స్వీకారం చేస్తారు.ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే 243 స్థానాల్లో 202 స్థానాలు గెలుచుకుని అఖండ విజయం సొంతం చేసుకుంది. ఎన్డీయే ప్రధాన భాగస్వామ్య పార్టీ అయిన బీజేపీ 89 సీట్లు గెలుచుకుని బీహార్‌లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో 85 సీట్లతో ఆర్జేడీ నిలిచింది. ఎన్డీయే కూటమిలోని ఎల్‌జేపీఆర్‌వీ 19సీట్లు, హెచ్ఏఎం 5, ఆర్ఎల్ఎం 4 సీట్లు గెలుచుకున్నాయి.

### కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు విజ్ఞప్తి

బీహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్‌కుమార్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ప్రభుత్వ ఏర్పా టుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు.

# 11 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అన్మోల్ బిష్ణోయ్

**అమెరికా డిపోర్ట్ అనంతరం భారత్‌కు తరలింపు.. పాటియాలా హౌస్‌కోర్టుకు అప్పగింత**



న్యూఢిల్లీ: ఎన్‌సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యకేసుతో సహా పలు కేసుల్లో వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ అన్మోల్ బిష్ణోయ్‌ను 11రోజుల ఎన్ఐఏ కస్టడీకి ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టు బుధవారంనాడు అప్పగించింది. అన్మోల్‌ను అమెరికా డిపోర్ట్ చేయడంతో అక్కడి నుంచి భారత్‌కు తరలించారు. అన్మోల్‌ను తీసుకువచ్చిన విమానం ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం ల్యాండ్ అయిన వెంటనే అతన్ని ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. పాటియాలా హౌస్ కోర్టు ముందు హాజరుపరిచింది. బిష్ణోయ్ క్రైమ్ సిండికేట్‌లో అన్మోల్ పాత్రను ఎన్ఐఏ తరఫు ప్రత్యేకపబ్లిక్ ప్రాసిక్యూటర్ రాహుల్ త్యాగి కోర్టుకు వివరించారు. ఈ నెట్‌వర్క్‌లో అన్మోల్ కీలకసభ్యుడని,2022 నుంచి పరారీలో ఉన్నాడని, ప్రస్తుతం జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ నడుపుతున్న టెర్రర్ గ్యాంగ్‌స్టర్ సిండికేట్‌లో అరెస్టయిన 19వ నిందితుడని తెలిపారు. టెర్రర్ గ్రూప్ ఆపరేషన్లకు అందుతున్న నిధులు, ఇతర సభ్యులను గుర్తించడం సహా విస్తృతస్థాయి సమాచారం వెలికితీసేందుకు అన్మోల్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణచేయాల్సి ఉంటుందని అన్నారు. కాగా, అన్మోల్‌పై రాజస్థాన్, పంజాబ్, మహారాష్ట్రలో 31 కేసులు నమోదయ్యాయి. ముంబైలో సంచల నం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్య కేసు నిందితు లతో అన్మోల్ సంప్రదింపుల సాగించినట్టు ఎన్ఐఏ గుర్తించింది. 2022లో పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య కేసులోనూ అతను అభియోగాలను ఎదుర్కొంటున్నాడు. ఆయనపై రూ.10 లక్షల రివార్డును కూడా ఎన్ఐఏ ప్రకటించింది.ఈ ఏడాది ప్రారంభంలో అమెరికాలో అన్మోల్ పట్టుబట్టాడు. ఈనెల 18న అతనిని యూఎస్ బహిష్కరించింది.

# ఏటీఎం వాహనం చోరీ.. రూ.7.11 కోట్లతో పరార్



బెంగళూరులో పట్టపగలే చోరీకి పాల్పడ్డారు దుండగులు. డైరీ సర్కిల్ వద్ద భద్రతా సిబ్బందిని మోసగించి ఏటీఎంలో నగదు తరలించే వాహనంలోని రూ.7.11కోట్ల నగదుతో ఉడాయించారు. ఏటీఎంలో క్యాష్ డిపాజిట్ చేసేం దుకు వెళుతుండగా ఈ ఘటన జరిగింది. నగరంలోని డైరీ సర్కిల్ వద్దగల ఓ ఏటీఎం మెషీన్‌లో నగదు డిపాజిట్ చేసేందుకు గానూ వాహనంలో క్యాష్‌తో బయలుదేరారు బ్యాంక్ సిబ్బంది. ఇంతలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ఉన్న ఓ ఇన్నోవా వాహనంలో దుండగులు సమీపించారు. తాము ఆర్‌బీఐ అధికారులమని చెబుతూనే సిబ్బందిని మోసగించి వాహనంలోని నగదును దోచుకెళ్లారు. చోరీకి గురైన సమయంలో అందులో రూ.7.11 కోట్ల క్యాష్ ఉందని సదరు సిబ్బంది పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక బృందంతో దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించనున్న బంగ్లా

**మాజీ ప్రధాని హసీనా అప్పగింత వ్యవహారం**



మానవత్వాన్ని మరచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో మాజీ ప్రధాని షేక్ హసీనాకు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. దీంతో ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా, బంగ్లా మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌ల అప్పగింతపై ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం అక్కడి విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్టు బంగ్లాదేశ్ మీడియా సంస్థలు వెల్లడించాయి. దేశం విడిచి పారిపోయిన హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లా ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేపట్టారని బంగ్లాదేశ్ దినపత్రిక ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఇంటర్‌పోల్‌కు అరెస్ట్ వారెంట్‌తోపాటు దరఖాస్తు సమర్పించినట్టు తెలిపింది. బంగ్లానుంచి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను తమకు అప్పగించాల్సిందిగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం.. భారత ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు కోరింది. ఆమె దేశం విడిచి పారిపోయిన నిందితురాలని, అందుకే ఆమెకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ ట్రైబ్యునల్ మరణ దండన విధించిందని పేర్కొంటూ ఆమెను తమకు అప్పగించాలని ఆ దేశ విదేశాంగశాఖ ఒత్తిడి తెస్తోంది. అయితే... హసీనాపై వచ్చిన అభియోగాలు రాజకీయంగా చేసినవే తప్ప వాటిలో వాస్తవం లేదని భావిస్తున్న భారత్.. ఆమెను ఎట్టిపరిస్థితుల్లోనూ వారికి అప్పగించదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు

# నా తల్లి ప్రాణాలను భారత్ కాపాడింది..

**షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్**



భారతదేశంవల్లే తన తల్లి ప్రాణాలు నిలిచాయని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ వెల్లడించారు. తన తల్లిపై హత్యాయత్నాన్ని నిరోధించిన ఘనత భారత్‌దేనని వ్యాఖ్యానించారు. షేక్ హసీనాకు స్వదేశంలో మరణశిక్ష విధించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

"భారత్ ఎల్లప్పుడూ మంచి మిత్రదేశంగా ఉంది. సంక్షోభ సమయంలో నా తల్లి ప్రాణాలు కాపాడింది. ఆమె బంగ్లాను వీడకపోయి ఉంటే.. మిలిటెంట్లు ఆమె హత్యకు కుట్రలు చేసేవారు. నా తల్లి ప్రాణాలు కాపాడినందుకు ప్రధాని మోదీకి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడిని" అని సాజిబ్ పేర్కొన్నారు. గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. అయితే ఆమెపై మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల నేపథ్యంలో పలు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై వాదనలు విన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ సోమవారం ఆమెను దోషిగా తేల్చి, మరణశిక్ష విధించింది. ఈ కేసుల విచారణలో భాగంగా బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం న్యాయ ప్రక్రియను పాటించలేదని సాజిబ్ విమర్శించారు.

బంగ్లాదేశ్‌లో అల్లర్లవేళ నాటి ప్రధాని హసీనాను ఒక ఫోన్ కాల్ కాపాడిందని, ఆ కాల్‌తో మూకదాడి నుంచి కేవలం 20 నిమిషాల తేడాతో ఆమె తప్పించుకొని సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారని 'ఇన్షాల్లా బంగ్లాదేశ్: ది స్టోరీ ఆఫ్ ఏన్ అన్‌ఫినిష్డ్ రివెల్యూషన్' పుస్తకంలో రచయిత వెల్లడించారు. హసీనాతో బాగా పరిచయం ఉన్న భారత ఉన్నతాధికారి ఒకరు ఆ కాల్ చేశారని పేర్కొన్నారు.

**బైడెన్ ప్రభుత్వం నిధులు పారించింది..**

బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ మార్పుకోసం జో బైడెన్ యంత్రాంగం మిలియన్ల కొద్దీ డాలర్లు వెచ్చించిందని సాజిబ్ తీవ్ర ఆరోపణలు చేశారు. యూఎస్ ఎయిడ్ ద్వారా ఆ నిధులను పారించిందని నిందించారు. అయితే ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వ వైఖరి మారిందని పేర్కొన్నారు. ఉగ్రముప్పు, బంగ్లాలో ప్రస్తుత పెరుగుతోన్న భావజాలంపై ఆందోళన చెందుతోందని అభిప్రాయపడ్డారు.

# రిపోర్టర్‌పై భగ్గుమన్న ట్రంప్

**జర్నలిస్ట్ జమాల్ హత్యపై ప్రశ్న వేసినందుకు ఆగ్రహం**



సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) దాదాపు ఏడేళ్ల తర్వాత అమెరికాలో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఓవల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఏబీసీ ఛానల్‌కు చెందిన ఓ రిపోర్టర్.. జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి హత్యపై ప్రశ్నించగా.. ట్రంప్ ఆమెపై మండిపడ్డారు. 2018లో జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి హత్యకు గురయ్యారు. దీని వెనక ఎంబీఎస్ హస్తం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఇదే విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం కూడా వెల్లడించింది. ఈ హత్యపై తాజాగా ఏబీసీ జర్నలిస్టు ప్రశ్నించగా.. అమెరికా నిఘా ఆరోపణలను తోసిపుచ్చుతూ ట్రంప్ క్రౌన్ ప్రిన్స్‌ను సమర్థించారు. 'మీరు మాట్లాడుతున్న ఆ పెద్దమనిషి చాలామందికి నచ్చలేదు. మీకు నచ్చినా.. నచ్చకపోయినా అది జరిగిపోయింది. క్రౌన్ ప్రిన్స్‌కు దానిగురించి ఏమీ తెలియదు. మనం దాన్ని అలాగే వదిలేయాలి. ఇలాంటి ప్రశ్నలు అడిగి మీరు అతిథిని ఇబ్బందిపెట్టాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో ఆయన రిపోర్టర్‌పై మండిపడ్డారు. ఆ ఛానల్‌కు సంబంధించి యూఎస్ లైసెన్స్‌ను రద్దు చేయాలన్నారు.. మీవి నకిలీ వార్తలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదే ప్రశ్నకు ఎంబీఎస్ స్పందిస్తూ ఖషోగ్గి హత్య చాలా బాధాకరమైనదన్నారు.

ట్రంప్ మొదటి పదవీకాలంలో జరిగిన ఖషోగ్గి హత్య సౌదీ- అమెరికాల మధ్య దౌత్య సంక్షోభానికి దారితీసింది. ప్రస్తుతం సౌదీతో తన సంబంధాలను పెంచుకునేందుకు ట్రంప్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంబీఎస్ పర్యటన నేపథ్యంలో అమెరికాతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. యూఎస్‌లో ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నారు. దీంతోపాటు ఎఫ్-35 ఫైటర్ జెట్లను సౌదీకి విక్రయించనున్నట్టు ట్రంప్ తెలిపారు. ఎంబీఎస్ పర్యటన నేపథ్యంలో ప్రథమ మహిళ మెలానియా ట్రంప్ విందును ఏర్పాటుచేశారు. ఇందులో ఫుట్బాల్ దిగ్గజం, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో కూడా పాల్గొన్నారు. ఈక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ తన చిన్న కుమారుడు బారన్ ట్రంప్.. రొనాల్డోకు పెద్ద అభిమాని అని వ్యాఖ్యానించారు.

# ఈ కళాఖండం ఖరీదు రూ.2087 కోట్లు!

**అరగంటలో అమ్ముడుపోయిన గుస్తాన్ క్లిమ్ చిత్రం**



ఆస్ట్రియన్ కళాకారుడు గుస్తాన్ క్లిమ్ గీసిన ఓ కళాఖండం వేలం లో రికార్డు స్థాయి ధర పలికింది. న్యూయార్క్ నిర్వహించిన వేలంలో 'ఎలిజబెత్ లెడరర్' చిత్రం 236.4మిలియన్ డాలర్లు (రూ.2087కోట్లు) పలికింది. ఆరుగురు బిడ్డర్లు ఇందుకు పోటీ పడగా.. కేవలం 20నిమిషాల్లోనే అమ్ముడైపోయింది. వేలంలో అమ్ముడైన అత్యంత ఖరీదైన రెండో కళాఖండంగా నిలిచింది. అయితే, కొనుగోలుదారుల వివరాలు మాత్రం వేలం సంస్థ వెల్లడించలేదు. ఆస్ట్రియన్ కళాకారుడు గుస్తావ్ క్లిస్ట్ గీసిన చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందాయి. ఆయన కళాఖండాలకు అంతర్జాతీయ మార్కెట్లో చాలా డిమాండ్ ఉంది. వియన్నాలో అత్యంత సంపన్న కుటుంబాన్ని వర్ణిస్తూ.. ఆయన గీసిన మహిళ చిత్రం ప్రపంచవ్యాప్తం గా ఆదరణ పొందింది. ఆరు అడుగుల పొడవున్న 'ఎలిజబెత్ లెడరర్' చిత్రాన్ని గీసేందుకు ఆయనకు దాదాపు మూడేళ్లు (1914-1916) పట్టినట్టు సమాచారం. ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ఆ కళాఖండం కొన్నేళ్లు కనిపించకుండా పోగా, ఇటీవలే లభ్యమైంది.

# సిడ్నీలో రోడ్డు ప్రమాదం

**భారత్‌కు చెందిన 8 నెలల గర్భిణి మృతి**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో భారత్‌కు చెందిన ఓ మహిళ మృతి చెందారు. మృతురాలు 8 నెలల గర్భిణి కావడం మరింత విషాదకరం. గత వారాంతంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భారత్‌కు చెందిన 33ఏళ్ల సమన్విత ధారేశ్వర్ కుటుంబం హార్న్‌బై ప్రాంతంలో నివాసముంటోంది. 8 నెలల గర్భిణి అయిన సమన్విత తన భర్త, మూడేళ్ల కుమారుడితో కలిసి సమీపంలోని పార్క్‌వద్దకు వాకింగ్‌కు వెళ్లారు. ఈ క్రమంలోనే ఫుట్ క్రాస్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన బీఎండబ్ల్యూ కారు ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలపాలైన సమన్వితను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గర్భస్థ శిశువు ప్రాణాలు కూడా దక్కలేదని తెలిపారు. మరికొన్ని వారాల్లో డెలివరీ కావాల్సిఉండగా.. ఈలోగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సమన్విత భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రమాదానికి కారణమైన బీఎండబ్ల్యూ కారును నడిపింది 19 ఏళ్ల ఆరోన్ పపాజోగ్లుగా గుర్తించారు. నిందితుడిని అరెస్టు చేసినట్టు పోలీసులు వెల్లడించారు. మృతురాలు సమన్విత స్థానికంగా ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో టెస్ట్ అనలిస్టా పనిచేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

# పాక్ ప్రభుత్వమే ఉగ్రదాడులు చేయిస్తోంది

**ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ సీఎం అఫ్రిది ఆరోపణలు**

ఖైబర్ ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్ ముఖ్యమంత్రి సోహైల్ అఫ్రిది.. పాకిస్థాన్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. రాజకీయ అజెండాలో భాగంగానే నకిలీ ఉగ్రదాడులు చేయిస్తోందన్నారు. అఫ్రిది పేర్కొన్నట్లుగా మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వాటి ప్రకారం.. గత నెలలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అఫ్రిది పాక్ ప్రభుత్వం ఖైబర్ ప్రాంతంలో ఉద్దేశపూర్వకంగా ఉగ్రవాద సంఘటనలను సృష్టిస్తోందని ఆరోపించారు. నిజమైన శాంతి ప్రయత్నాలను అడ్డుకుంటుందన్నారు. ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైన పష్తూన్ తహాఫుజ్ మూమెంట్ (పీటీఎం) సభ్యులు అపహరణకు గురైనట్టు తెలుస్తోంది. దీన్ని అఫ్రిదీ తీవ్రంగా ఖండించారు. శాంతిమార్గాలను పక్కదారి పట్టించడంతోపాటు అఫ్ఘానిస్థాన్‌తో తమ ప్రావిన్సు మధ్య ఏర్పడిన సంబంధాలను అడ్డుకునేందుకు ఇస్లామాబాద్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నంగా దీన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ నాయకుడు, మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ లాగానే తానూ తలవంచనన్నారు.. శాంతి ప్రయత్నాలకు భంగం కలిగించేవారిని ఉమ్మడి శత్రువుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఫఖ్తుంఖ్వా ప్రాంతాల్లో కొనసాగుతున్న సైనిక కార్యకలాపాలను ఆయన విమర్శించారు. సాయుధ దళాలు ఉగ్రవాద ఏరివేత పేరుతో పౌరులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటీవల ఫఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని తిరా లోయలోని పాక్ వైమానిక దాడులు చేసినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో అనేకమంది మహిళలు, చిన్నారులతో సహా 30మంది ప్రాణాలు కోల్పోయారు. సైనిక కార్యకలాపాలను సమర్థించుకునేందుకు ఇస్లామాబాద్ సరిహద్దు ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు.

# మూడో వన్డేలో భారత్ ఏ ఓటమి

- బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో విఫలం
- దక్షిణాఫ్రికా ఓపెనర్ల అద్భుత శతకాలతో ఘన విజయం

రాజ్‌కోట్ వేదికగా దక్షిణాఫ్రికా-ఏతో బుధవారం జరిగిన మూడో వన్డేలో భారత-ఏ జట్టుకు ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో దారుణంగా విఫలమైంది. ఫలితంగా ప్రొటీస్ చేతిలో 73 పరుగుల తేడాతో పరాజయంపాలైంది. అయితే ఇది వరకే సౌతాఫ్రికా సిరీస్ కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ విజయం ఆ జట్టుకు కాస్తా ఊరటనిస్తుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ తొలి రెండు వన్డేలు గెలిచి 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక మూడో వన్డే విషయానికి వస్తే... టాస్ ఓడిన సౌతాఫ్రికా తొలుత బ్యాటింగ్ చేసింది. ఆ జట్టు ఓపెనర్లు లూహాన్ డ్రి ప్రిటోరియస్ (123), రివాల్డో మూన్‌సామి (107) అద్భుత శతకాలు సాధించారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 325 పరుగులు చేసింది. రుబిన్ హెర్మన్ (11), క్వెషైల్ (1), కెప్టెన్ ఆకెర్‌మన్ (16), డియాన్ ఫార్రెస్టర్ (20) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. వీరంతా కూడా ఓపెనర్ల మాదిరిగా రాణించి ఉంటే సౌతాఫ్రికా ఇంకాస్త భారీ స్కోర్ చేసేది. ఆఖర్లో డెలానో పాట్‌గెటర్ (30బి) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడి.. ప్రొటీస్ స్కోర్‌ను



300 మార్కు దాటించాడు. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ముఖ్యంగా ఖలీల్ అహ్మద్ 10 ఓవర్లలో 82 పరుగు లిచ్చాడు. కేవలం రెండు వికెట్లు మాత్రమే తీశాడు.

**టాపార్డర్ విఫలం:**

ఇక భారత్ బ్యాటింగ్ విషయానికి వస్తే... 326 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన టీమిండి యా ఆది నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఇన్ ఫామ్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ (25) సహా టాపార్డర్ అంతా ఘోరంగా విఫలమైంది. విధ్వంస కర బ్యాటర్ అభిషేక్ శర్మ, కెప్టెన్ తిలక్ వర్మ చెరో 11, రియాన్ పరాగ్ 17 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. ఆతర్వాత ఇషాన్ కిషన్(53), ఆయుశ్ బదోని (66) భారత్ విజయం కోసం కాసేపు పోరాడారు. 49.1 ఓవర్లలో 252 పరుగులకు భారత్ ఆలౌటైంది. న్యూజిలాండ్ బౌలర్లలో నకాబా పీటర్ 4 వికెట్లు సాధించాడు. మొరేకి 3, ఫోర్టుయిన్ 2 పడగొట్టారు.



### రింకూ సింగ్ ఊచకోత!

రంజీ ట్రోఫీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్ చెలరేగుతున్నాడు. బుధవారం తమిళనాడుతో డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో విజృంభించాడు. 247 బంతుల్లో 17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176 పరుగుల భారీ స్కోర్ చేశాడు. అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించినా.. తృటిలో చేజార్చుకున్నాడు.

## వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయిన రోహిత్ శర్మ

భారత వెటరన్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అది కూడా కేవలం ఒక్క పాయింట్ తేడాతో కోల్పోవడం గమన్హారం. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో సెంచరీ చేసిన న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ (782 పాయింట్లు) రెండు స్థానాలు ఎగబాకి టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. రోహిత్



(781 పాయిట్ల) రెండో స్థానానికి పడిపోయాడు. అఫ్గానిస్థాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ (764), శుభ్‌మన్ గిల్ (745), విరాట్ కోహ్లీ (725) వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. మరోవైపు వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం అందుకున్న రెండో న్యూజిలాండ్ ప్లేయర్‌గా డారిల్ మిచెల్ నిలిచాడు. అంతకుముందు 1979లో గ్లెన్ టర్నర్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. కివీస్ జట్టుకు చెందిన మార్టిన్ క్రోవ్, ఆండ్రూ జోన్స్, రోజర్ ట్వోస్, నాథన్ ఆస్టిల్, కేన్ విలియమ్సన్, మార్టిన్ గప్టిల్, రాస్ టేలర్ వంటి ఆటగాళ్లు టాప్-5లో నిలిచినా వీరిలో ఒక్కరు కూడా అగ్రస్థానానికి చేరుకోలేకపోయారు. ఈ వన్డే ర్యాకింగ్స్ లో టీమిండియా ప్లేయర్లు శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఒక్కో స్థానం మెరుగై వరుసగా 8వ, 16వ ర్యాంకులకు చేరుకున్నారు. ఇక కోల్‌కతా వేదికగా భారత్‌తో జరిగిన తొలి టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో అర్ధ శతకం చేసిన సౌతాఫ్రికా కెప్టెన్ తెంబా బావుమా రెండు స్థానాలు జంప్ ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నాడు. యశస్వి జైస్వాల్ ఐదు నుంచి ఏడో ర్యాంకుకు పడిపోగా.. శుభ్‌మన్ గిల్ రెండు స్థానాలు మెరుగై 11వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ నాలుగు స్థానాలు దిగజారి 12వ ర్యాంకులో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో సౌతాఫ్రికాతో తొలి టెస్టులో ఆరు వికెట్లు పడగొట్టిన జస్‌ప్రీత్ బుమ్రా టాప్ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండు స్థానాలు మెరుగై 13వ ర్యాంకులో ఉన్నాడు. కల్దీప్ కెరీర్‌లో బెస్ట్ ర్యాంక్ ఇదే. రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ ర్యాంకుకు చేరుకున్నాడు.

## అండర్ 19 వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్

- క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్



ఇటీవలే మహిళల వన్డే ప్రపంచకప్ 2026 ముగిసింది. ఈ టోర్నీలో భారత్ విశ్వ విజేతగా నిలిచింది. తొలిసారి వన్డే ప్రపంచకప్ ను టీమిండియా ముద్దాడింది. ఈ టోర్నీని క్రికెట్ ఫ్యాన్స్ ఫుల్‌గా ఎంజాయ్ చేశారు. ఈ క్రమంలోనే వారికి మరో సూపర్ న్యూస్ వచ్చింది. మరో ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదలైంది. పురుషుల అండర్ 19 ప్రపంచ కప్ 2026 షెడ్యూల్‌ను ఐసీసీ ఇవాళ (నవంబర్ 19) రిలీజ్ చేసింది. ఈ టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమివ్వను న్నాయి. పురుషుల అండర్ 19 వన్డే వరల్డ్ కప్ వచ్చే ఏడాది (2026) జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6 మధ్యలో జరుగనుంది. 16 జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీలోని తొలి మ్యాచ్‌లో గత ఎడిషన్ రన్నరప్ భారత్, యూఎస్ తలపడనున్నాయి. అదేరోజు జింబాబ్వే, స్కాట్లాండ్.. టాంజా నియా, వెస్టిండీస్ మ్యాచ్‌లు కూడా జరుగనున్నాయి. మూడు వారాల పాటు జరిగే ఈ టోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగను న్నాయి. ఫిబ్రవరి 6న హరారేలో జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీ ముగుస్తుంది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా.. వారి తొలి మ్యాచ్‌ను జనవరి 16న ఐర్లాండ్‌తో ఆడనుంది. ఈ టోర్నీ లోని మ్యాచ్‌లు రెండు ఆతిథ్య దేశాల్లోని ఐదు మైదానాల్లో జరగనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొనే 16 జట్లను 4 గ్రూప్‌లుగా విభజించారు. అనంతరం సూపర్-6, సెమీఫైనల్స్, ఫైనల్స్ జరుగుతాయి. ఈ టోర్నీకి సంబంధించిన వార్మప్ మ్యాచ్‌లు జనవరి 9 నుంచి 14 మధ్యలో జరుగుతాయి.

### ఏ ఏ గ్రూపుల్లో ఎవరు?

**గ్రూప్-ఏ:**
భారత్, బంగ్లాదేశ్,
అమెరికా, న్యూజిలాండ్

**గ్రూప్-బీ:**
జింబాబ్వే, పాకిస్థాన్,
ఇంగ్లండ్, స్కాట్లాండ్

**గ్రూప్-సీ:**
ఆస్ట్రేలియా, ఐర్లాండ్,
జపాన్, శ్రీలంక

**గ్రూప్-డీ:**
వెస్టిండీస్, టాంజానియా,
ఆఫ్గానిస్తాన్, దక్షిణాఫ్రికా

## విండీస్ క్రికెటర్ హోప్ అరుదైన రికార్డ్



న్యూజిలాండ్ పర్యటనలో వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను కోల్పోయింది. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 0-2 తేడాతో విండీస్ కోల్పోయింది. నేపియర్ వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ చేతిలో విండీస్ ఓడింది. వర్షం కారణంగా 34 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వీరంగం చేశాడు. కివీస్ బౌలర్లను ఊచకోత కోస్తూ, విధ్వంసకర శతకం బాదాడు. కేవలం 69 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 109 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. అయితే హోప్ సెంచరీ వృథా అయింది. కివీస్ మూడు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకుంది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 34 ఓవర్లకు కుదించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 34 ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. షాయ్ హోప్ 109 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో అతడి తర్వాత రెండో అత్యధిక స్కోర్ కేవలం 22 పరుగులు మాత్రమే. మిగిలిన వాళ్లు ఆశించిన మేర రాణించ లేదు. అకీమ్ అగస్ట్, జస్టిన్ గ్రీవ్స్, రొమారియో షెపర్డ్ తలో 22 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో నాథన్ స్మిత్ 4, జేమీసన్ 3, టిక్నర్, సాంట్నర్ తలో వికెట్ తీశారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు డెవాన్ కాన్వే (90), రచిన్ రవీంద్ర (56) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. ఆఖర్లో టామ్ లాథమ్ (39), మిచెల్ సాంట్నర్ (34) మెరుపు ఇన్నింగ్స్‌లతో చెలరేగడంతో కివీస్ మరో 3 బంతులు మిగిలుండ గానే టార్గెట్‌ను అందుకుంది. ఇక నామమాత్రపు చివరి వన్డే హామిల్టన్ వేదికగా నవంబర్ 22న జరుగనుంది.

**హోప్ అరుదైన రికార్డు**

ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన షాయ్ హోప్ అనే రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. సచిన్, కోహ్లీ, రాహుల్ ద్రావిడ్ వంటి స్టార్ ప్లేయర్లు సాధ్యం కానీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. న్యూజిలాండ్ పై తన తొలి వన్డే సెంచరీ నమోదు చేశాడు. అలానే వెస్టిండీస్ ఆల్‌టైమ్ వన్డే సెంచరీల జాబితాలో బ్రియాన్ లారాతో సమానంగా 19 సెంచరీలతో రెండవ స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ 25 సెంచరీలతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. టెస్ట్ ఆడే 12 దేశాలపై, అన్ని ఫార్మాట్లను కలుపుకుని సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా షాయ్ హోప్ చరిత్ర సృష్టించాడు. అప్పట్లో టెస్ట్ హోదా కలిగిన 10 దేశాలపై సెంచరీ చేసిన మొదటి వ్యక్తి భారత మాజీ బ్యాట్స్‌మన్ రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఆయన రిటైర్ అయిన తర్వాత టెస్టు హోదా కలిగిన దేశాల సంఖ్య 12కు చేరింది. సచిన్ టెండూల్కర్ కూడా రిటైర్ అయ్యే వరకు టెస్ట్ క్రికెట్ ఆడుతున్న 9 జట్ల మాత్రమే సెంచరీ సాధించాడు. న్యూజిలాండ్‌పై చేసిన సెంచరీతో హోప్ 6,000 వన్డే పరుగుల మార్కును కూడా దాటాడు.

# సమంత.. నిమ్రత్.. అద్భుతంగా చేశారు



ప్రేక్షకులను విశేషంగా అలరించిన వెబ్ సిరీసుల్లో 'ఫ్యామిలీ మ్యాన్' ఒకటి. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ సిరీస్ ముచ్చటగా మూడోసారి అలరించడానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. నవంబర్ 21నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్ మాట్లాడుతూ ఈ వెబ్ సిరీస్‌లోని సమంత, నిమ్రత్‌కౌర్ పాత్రల గురించి ప్రస్తావించారు. "ఫ్యామిలీ మ్యాన్‌లో సమంత, నిమ్రత్ పాత్రలను వారిని దృష్టిలో పెట్టుకొని రాయలేదు. కానీ, వారిద్దరూ ఆ పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. పాత్రలో నటించింది ఎవరు అనే దానికంటే నటించిన వారు ఆ పాత్రలకు ఎంత న్యాయం చేశారనేది ముఖ్యం. నేనెప్పుడూ పాత్రలో నటిస్తోంది పురుషుడా? మహిళా? అనేది చూడను. ఈ సిరీస్‌లో చాలా పాత్రలు పురుషులు సులభంగా పోషించదగినవే. కానీ, ఆ దృష్టిలో నేనెప్పుడూ చూడలేదు" అని రాజ్ అన్నారు. ఇక ఫ్యామిలీ మ్యాన్ మూడో సీజన్‌లో ప్రతి ఎపిసోడ్ ఒక సినిమాలా ఉంటుందని తెలిపారు. దీని షూటింగును వేర్వేరు ప్రదేశాల్లో చెబుతూ.. ఒక్కో ఎపిసోడ్ ఒక ఫీచర్ ఫిల్మ్‌తో సమానమన్నారు. రెండో సీజన్‌లో సమంత శ్రీలంక తమిళ పులిగా నటించి థ్రిల్ పంచారు. ఇప్పుడు మూడో భాగంలో జైదీప్ అహ్లావత్, నిమ్రత్ కౌర్ తీసుకుంటున్నారు. ఫస్ట్ సీజన్ ముంబయి,ఢిల్లీ నేపథ్యంలో సాగగా, సీజన్2ను చెన్నై, శ్రీలంక ఇతివృత్తంగా తీశారు. 'సీజన్3' పూర్తిగా చైనా సరిహద్దుల్లో పొంచి ఉన్న శత్రుమూకలతో జరిగే పోరాటాన్ని చూపించనున్నారు.

## కొడుకు పేరు ప్రకటించిన పరిణీతి దంపతులు



తమ తనయుడి పేరును నటి పరిణీతి చోప్రా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా దంపతులు ప్రకటించారు. నీర్ అని నామకరణం చేసినట్టు తెలియజేశారు. నీర్ అంటే స్వచ్ఛమైన, దైవత్వంతో నిండిన, అపరిమితమైనది అని అర్థం. ఈ వివరాలను అభిమానులతో పంచుకుంటూ సోషల్ మీడియాలో ఫొటోలు పంచుకున్నారు. ప్రియాంక చోప్రా, కియారా అద్వాణీ తదితర సినీ ప్రముఖులు సహా ఆమె అభిమానులు ఈ పోస్టును లైక్ చేశారు. పేరు బాగుందంటూ కామెంట్లు పెట్టారు. నెలక్రితం బాబుకు జన్మనిచ్చారు పరిణీతి.

## లెజెండ్ డైరెక్టర్‌తో అశ్విన్ కొత్త ప్రాజెక్టు





టాలీవుడ్‌లో వరుస బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రస్తుతం ది మోస్ట్ ప్రెస్టీజియస్ 'కల్కి 2898 ఎడి' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నాడు. ఇక ఈ సినిమాతో మరోసారి ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు నాగ్ అశ్విన్ రెడీ అవుతున్నాడట. దీనికి భిన్నంగా.. నాగ్ అశ్విన్ ఓ లెజెండరీ డైరెక్టర్‌తో చేతులు కలపబోతున్నట్టు టాక్ మొదలైంది. దిగ్గజ డైరెక్టర్ సింగీతం శ్రీనివాస్ డైరెక్షన్‌లో నాగ్ అశ్విన్ త్వరలో సినిమాను ప్రొడ్యూస్ చేయబోతున్నట్టు తెలుస్తోంది.

గతంలో అనుదీప్ కెవి డైరెక్షన్‌లో 'జాతిరత్నాలు' చిత్రాన్ని తెరకెక్కించిన సంగతి తెలిసిందే. మరి ఈసారి సింగీతం శ్రీనివాస్‌రావు ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారా.. అనేది ఆసక్తికరంగా మారింది. గతంలో సింగీతం తెరకెక్కించిన చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో అందరికీ తెలిసిందే. నాగ్ అశ్విన్ ప్రొడ్యూస్ చేయబోయే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియనున్నాయి.

## కథను నమ్మాకే.. పాత్రను ఒప్పుకుంటా

తన 18 ఏళ్ల కెరీర్ గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు నటి దీపికా పదుకొణె. 'ఓం శాంతి ఓం' నుంచి 'కల్కి 2898 ఏడీ' వరకూ ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించిన దీపికా.. కొన్నిసార్లు స్క్రిప్ట్ ఎంపికలో తప్పులు చేసినట్లు వెల్లడించారు. ఈ ఎంపికలపై విచారం వ్యక్తం చేశారు. రెమ్యూనరేషన్ ముఖ్యం కాదు. దీనికి విరుద్ధమైన వాస్తవాలు కూడా ఉంటాయి. కొన్ని ప్రాజెక్టులు కమర్షియల్‌గా హిట్ కాకపోవచ్చు.. అవి పెద్ద సినిమాలు కూడా కాకపోవచ్చు. కానీ, నేను ఆ వ్యక్తులను ఆ కథలోని సందేశాన్ని నమ్మి వాటిని అంగీకరిస్తాను. దానికోసం నిలబడతాను. గతంలో ఇంత స్పష్టంగా ఆలోచించలేకపోయాను. ఇప్పుడు ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తున్నా. కొన్నిసార్లు వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు 'అప్పుడు ఏంఆలోచించాను' అని అనిపిస్తుంది. బహుశా పదేళ్ల తర్వాత నేను ప్రస్తుతం ఎంపిక చేసుకున్న వాటి విషయంలోనూ ఇలానే ప్రశ్నించుకుంటానేమో.. ఎందుకంటే ఇదంతా నేర్చుకోవడంలో భాగం" అని చెప్పారు. ఇక ప్రస్తుతం దీపికా రెండు భారీ సినిమాల్లో నటిస్తున్నారు. షారుక్ సరసన 'కింగ్'తో అలరించనున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. సుహానా ఖాన్, అభిషేక్ బచ్చన్, రాణీముఖర్జీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది వేసవిలో ఇది విడుదల కానుంది. దీనితోపాటు అల్లు అర్జున్ అట్లీ దర్శకత్వంలో రానున్న చిత్రంలోనూ దీపికా నటిస్తున్నారు.






## వారణాసినుంచి 'రణ కుంభ' సాంగ్

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా భారీస్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన గ్లోబ్‌ట్రోటర్ ఈవెంట్‌లో ఈ పాత్రను పరిచయం చేస్తూ ఓ పాట రూపంలో ప్రజెంట్ చేశారు. ఇప్పుడు ఇదే పాట ఆడియోను విడుదల చేశారు. 'ప్రళయం ప్రళయం' అంటూ సాగే ఈ 'రణ కుంభ' పాట క్యాచీ ట్యూన్‌తో వినిపిస్తోంది.

## నా ప్రాణమున్నంత వరకూ..



టాలీవుడ్‌లో.. హీరో డైరెక్టర్ క్రేజీ కాంబోల్లో బోయపాటి, బాలయ్య కాంబినేషన్ ఒకింత స్పెషల్. ఒకప్పుడు బాలయ్య బి గోపాల్‌ల కాంబినేషన్‌కు ఏ రేంజ్ క్రేజ్ ఉండేదో.. ఇప్పుడు బాలయ్య బోయపాటి కాంబోకి ఒకమెట్టు ఎక్కువ క్రేజే ఉంది. ఇక బాలయ్య బోయపాటినుంచి ఇదివరకే వచ్చిన మూడు సినిమాలు ఒకదాన్ని మించి ఒకటి సెన్సేషనల్ హిట్ అయ్యాయి. ఇక తమనుంచి నాలుగో సినిమా అఖండ-2 తాండవం వస్తుంది. ఈ సినిమా తర్వాత మరిన్ని సినిమాలు ఈ కాంబినేషన్‌లో రావాలన్న ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వినిపిస్తున్నాయి. దీనికి బోయపాట కమిటెడ్ ఆన్సర్ ఇవ్వడం పెద్ద వైరల్‌గా మారింది. "బాలయ్యకు ఓపిక ఉన్నంత వరకు.. నాకు ఊపిరి ఉన్నంతవరకు.." ఈ కాంబోలో సినిమాలు వస్తుంటాయని బోయపాటి అభిమానులకి బిగ్ అప్డేట్ అందించారు. సో.. రానున్న రోజుల్లో తమనుంచి మరిన్ని సాలిడ్ ప్రాజెక్ట్‌లు రానున్నాయనే ఆశిద్దాం.

## నయన్‌కు రూ.10కోట్ల గిఫ్ట్

ఇండస్ట్రీలో అందమైన జోడీల్లో నయనతార- విఘ్నేశ్ శివన్‌ల జంట ఒకటి. సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ పరస్పరం ప్రేమను వ్యక్తపరుచుకుంటూ ఉంటారు. నవంబర్ 19న నయనతార 41వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నయనతారకు ఆమె భర్త విఘ్నేశ్ ఖరీదైన బహుమతి ఇచ్చారు. ప్రతి ఏడాది లగ్జరీ వాహనాలను బహుమతిగా ఇచ్చే విఘ్నేశ్.. ఈ ఏడాది కూడా రోల్స్ రాయిస్ బ్లాక్ బ్యాడ్జ్ స్పెక్టర్‌ను గిఫ్ట్ ఇచ్చి విషెస్ చెప్పారు. దీని విలువ సుమారు రూ.10 కోట్లు ఉంటుందని సమాచారం. 2023లో విఘ్నేశ్ నయన్‌కు మెర్సిడెస్ మేబాచ్ కారును గిఫ్ట్ ఇచ్చారు. దీని విలువ రూ.3 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. 2024లో మెర్సిడెస్ బెంచ్ మేబ్యాక్ జీఎల్ఎస్ 600ను బహుమతిగా ఇచ్చారు. ఇది రూ.5 కోట్లు ఉండొచ్చని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ ఏడాది దాన్ని డబుల్ చేస్తూ రూ.10కోట్ల గిఫ్ట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఈ లేడీ సూపర్ స్టార్ చేతిలో 9 ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో చిరంజీవి- అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానుంది. అలాగే బాలకృష్ణ- గోపీచంద్ మలినేని కాంబోలో రానున్న చిత్రంలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనుంది.



## కార్తీ.. "అన్నగారు వస్తారు"

తమిళ టాలెంటెడ్ హీరోల్లో ఒకరైన కార్తీనుంచి రానున్న తాజా చిత్రాల్లో వా వాథియర్.. సర్దార్ 2 ఉన్నాయి. దర్శకుడు నలన్ కుమారస్వామి తెరకెక్కిస్తున్న పోలీస్ యాక్షన్ డ్రామానే వా వాథియర్. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతిశెట్టి హీరోయిన్. ఈ సినిమా ఇన్ని రోజులు కేవలం తమిళంలో మాత్రమే అప్డేట్స్‌తో వచ్చింది. దీంతో కార్తీ సినిమా ఈసారి తెలుగులో రిలీజ్ లేదు అనుకున్నారు ఫ్యాన్స్. ఇప్పుడు వాళ్లలో ఆసక్తి రేకెత్తిస్తూ.. ఫైనల్‌గా క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాని తెలుగులో "అన్నగారు వస్తారు" అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో రివీల్ చేశారు. సో తెలుగు ఆడియెన్స్ ఇప్పుడు సినిమాపట్ల ఆసక్తి చూపించడం మొదలుపెట్టారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తుంటే.. స్టూడియో గ్రీన్ నిర్మిస్తోంది. డిసెంబర్‌లో విడుదలకు సినిమాని మేకర్స్ సిద్ధం చేస్తున్నారు.

